Reg. No. 1118. 31647

విడిప్రతిక అణా 2.

ఆంధ్రపత్రిక

Founder : K. NAGESWARA RAO

VOL 30. ANDHRA PATRIKA, MADRAS MONDAY, 20-3-1944 No. 294

యుద్ధానంతరం వైమానిక సర్వీసుల నిర్మాణం

ఇండియా ప్రభుత్వపు స్కీము

న్యూఢిల్లీ, మార్చి 16:—యుద్ధానంతర సివిల్ వైమానికరవాణా విషయమై ఇండియా ప్రభుత్వమువారు తయారుచేసిన ప్రణాళికయందలి వివరములను పత్రికాప్రతినిధులసభలో నేడు తపాలా విమాన రవాణా శాఖ సభ్యుడగు సర్ మహమ్మద్ ఉస్మాన్‌గారు దెలిపిరి.

ఈవివరములు ఒక మెమొరండంరూపమున పొందుపరుపబడినవి. ఇవి యుద్ధానంతర పునర్నిర్మాణ పాలసీకమిటీవారికి నివేదింపబడునని ఉస్మాన్‌గారు చెప్పిరి.

స్కీమునందలి వివరములు

ఈ ప్రణాళిక ననుసరించి భారతదేశమునందలి వాణిజ్య రాజకీయ కేంద్రములమధ్య విమానసర్వీసులు ఏర్పరుపబడును. పరిసర దేశముల రాజధానులకుగూడ ఈవిమానములు వెళ్లును.

భారతదేశములో ఉత్తరమునుండి దక్షిణమునకును, తూర్పునుండి పశ్చిమమునకును బోవుచు మహానగరాచారులలో ప్రతిరోజు విమానములు నడుపబడును. అవసరమైన ప్రదేశములలో ఈ రహదారులనుండి శాఖామార్గములుగూడ యేర్పరుపబడును. యుద్ధపూర్వముండిన విమాన సర్వీసులతో పోల్చిచూచినయెడల ఈ విమానము లెక్కువ 'ఫ్లయింగుమైళ్ళు' 5 రెట్లుగాను, 'టన్నుమైళ్లు' 15 రెట్లుగాను వుండును.

విమానములలో ఎక్కువగా ప్రయాణము చేయవలెనని ప్రజలను ప్రోత్సహించుట ఈ ప్రణాళిక ఉద్దేశ్యముకాదు. ఇందుకై అనుబంధ ప్రణాళిక నొకదానిని తయారుచేయవలెని యుండును. ప్రస్తుత పరిస్థితులలో యావద్భారతదేశము సాంఘికముగాను, ఆర్థికముగాను అభివృద్ధియగుట కవసరమగు విమానసర్వీసుల నేర్పరుచుట ఈ స్కీము ఉద్దేశ్యమై యున్నది.

యుద్ధానంతర సమయమున భారతదేశములోను భారతదేశము చుట్టుప్రక్కలనడుమ విమాన సర్వీసులు ఈ క్రింది విధముగా నుండును. (1) అంతర్జాతీయ విమాన సర్వీసులు, ఈ సర్వీసులలో పనిచేయు విమానములు సామ్రాజ్య దేశములకును, విదేశములకును వెళ్లును. (2) భారతదేశమునందలి రహదారులమీద వెళ్లు విమానసర్వీసులు. ఈ విమానములు పరిసర దేశములకుగూడ పోవును (3) రహదారులనుండి వెళ్లు శాఖా మార్గములు.

రహదారిమార్గములలోను, శాఖామార్గములలోను విమానసర్వీసులను యెక్కువజేయుట ప్రణాళిక ముఖ్యోద్దేశము. అంతర్జాతీయసర్వీసుల అభివృద్ధి ఇతరదేశముల సహకారముపై నాధారపడియుండును. ఇందు విషయమై యిప్పుడు వివిధదేశములమధ్య చర్చలు జరుగుచున్నవి. ఈచర్చలలో భారతప్రభుత్వమువారు ఈ క్రిందివైఖరి నవలంబించెదరు. దేశమునందలి ఆంతరంగిక సర్వీసులను నడుపు హక్కు భారతకంపెనీలకుండవలెనను మినహాయింపుతోను, ఇతర దేశములవారికి భారతదేశములో నెట్టి హక్కులుండునో, అట్టి హక్కులే యితరదేశములలో భారతీయులకుండవలెనను మినహాయింపుతోను అందరు ఎచ్చటబట్టిన నచ్చట యాచ్ఛికముగా విమానములను నడుపవచ్చునను సిద్ధాంతమునకు భారత ప్రభుత్వము వారంగీకరించెదరు.

రహదారి మార్గములలో విమాన సర్వీసులను నడుపువిషయమున ప్రభుత్వమువారు ప్రణాళికను తయారుచేసి అమలు చేసెదరు ప్రతిరోజు ఒకవిమానము బయలుదేరుటకును, ఒకవిమానము తిరిగివచ్చుటకును ఏర్పాట్లు చేయబడును. వీలైనయెడల రాత్రిపూట గూడ విమానములను నడిపెదరు. శాఖాసర్వీసులను రహదారి సర్వీసులతోనే పరిగణించెదరు.

స్థానికముగా విమానసర్వీసును అభివృద్ధిచేయు పని నిస్థానిక ప్రయివేటు కంపెనీలకు వదలవచ్చునని యును, స్థానమివాడ చేయవలసిన యేర్పాట్లకుమాత్రమే ప్రభుత్వమువారు సహాయము చేయగలరనియు ప్రణాళిక తెలుపుచున్నది.

వ్యయము

యుద్ధపూర్వపరిధులప్రకారము ముఖ్యసర్వీసులను నడుపుట కవసరమగు విమానములకు ఒకకోటి 50 లక్షల రూపాయిలు ఖర్చగును. ఈ విమానములను నడుపుటకు మొదటి సంవత్సరమున 2 కోట్ల 58 లక్షలగును ఇది క్రమేపి తగ్గి 5 వ సంవత్సరమున 1 కోటి 90 లక్షలగును. ఈ విమానములు టపా, సరకులవి, ప్రయాణికులను మోసుకొనిపోయి ద్రవ్య మార్జించును. ఇట్లు చేకూరు ద్రవ్యము మొదటిసంవత్సరమున విమానములను నడుపుటకగు ఖర్చుకంటె ఒకకోటి 60 లక్షల రూపాయలు తక్కువగా నుండును. 5 వ సంవత్సరమున 13 లక్షల రూపాయలు లాభము వచ్చును. ఈ సర్వీసులను ప్రభుత్వమువారుగాని, శాసన పూర్వకముగా నేర్పరుపబడిన ఒక కార్పొరేషనుగాని ఏకగుత్తకల కంపెనీగాని, కొన్ని కంపెనీలుగాని నడుపవచ్చును.

అ. ప్రె.

బొగ్గు ఉత్పత్తి ప్రోత్సహింప బోనసులు

భారత ప్రభుత్వ సంకల్పం

(స్వకీయవిలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 17:—

ప్రతి బొగ్గు గనిలో దామాషా ఉత్పత్తి ఇంత అని వుంటుంది. దానికి మించి హెచ్చు ఉత్పత్తి చేయగల గనుల యజమానులకు ప్రభుత్వంవారు ఆరునెలల కొకదఫా బోనసులు ఇవ్వటానికి నిశ్చయించారు గనుల్లో బొగ్గుఉత్పత్తిలో ఆధిక్యతను బట్టి బోనసులు లెక్లు నిర్ణయించారు. బోనసులకు అధికలాభాల పన్ను వర్తించగుకాని అధికాదాయాలపన్ను వర్తిస్తుంది. బోనసులకయ్యే ఖర్చు రాబట్టడానికి బయటకు బంపిన బొగ్గుపై కంట్రోలరు ఉత్తర్వుల ననుసరించి పన్ను విధిస్తారు. ఆ విధంగా వసూలైన పన్ను ఒక నిధిగ ఏర్పరుపబడుతుంది ఏప్రిల్ 7 తేదీ నుంచి 30-9-1944 వరకు పన్ను 1-కి నాల్గణాలచొ॥ న పన్ను వసూలు చేస్తారు ఎప్పుడైనా దామాషాలెక్కకు ఉత్పత్తి జరక్కపోతే అందుకు తగినకారణం చూపించాలి. లేకపోతే అవసరమైతే ఆగనిని ప్రభుత్వంవారు వశపరచుకోవటానికిగూడా వెనుదీయరు. ఏ రెండుమూడుగనులవారుగాని కుట్రచేసి బోనసులు ఎక్కువతీసుకోవటానికని ఉత్పత్తిని పెంచితే, ప్రభుత్వంవారు బోనసులు ఇవ్వరు. ఈవిధంగా భారతదేశములో సక్లయిలు సమంగా జరుగగలవనీ, దొంగ మార్కెటువ్యాపారం తగ్గగలదనీ ప్రభుత్వంవారి ఆశయం. ప్రతినెలా అయిదో తేదీ కల్లా ఏ ఏగనినుంచి బొగ్గుఉత్పత్తి, పంపకం, ఏ ఏవిధంగా ఎవరుకులు జరిగినవో, గనులయజమానులు కమిషనరుకు లెఖ్ఖలు పంపాలి.

ధర నిర్ణయం

గనులవారొక సహకారసంఘంగా ఏర్పడి పని చెయ్యాలి. కోల్ కమిషనరు ఆబొర్డుపై ఛైయిర్మన్ గ వుంటారు. ఏగనిలోనైనా బొగ్గుఉత్పత్తి ఆపవలసిందని కమిషనరు కోరవచ్చు. ఆ ఉత్తర్వును ఉల్లంఘించటం నేర మౌతుంది. కమిషనరుని ఫార్సుపై ప్రభుత్వంవారు బొగ్గుధర నిర్ణయిస్తారు.

శ్రీమతి సరోజని నాయుడుకి ఆహ్వానం

బ్రిటనులో ఉత్సాహము

లండన్, మార్చి 16.—కాంగ్రెసుపక్షపు అభిప్రాయాలను బ్రిటిష్ ప్రజలకు విశదీకరించుటకై బ్రిటనుకు రావలయునని శ్రీమతి సరోజని నాయుడుగారికి ఆహ్వానం అందచేస్తు మాంచెస్టరుగార్డియనులో ప్రకటించిన లేఖ బ్రిటనులోపెక్కువర్గాలయందు సంచలనం కలుగజేసిందనియు, పెక్కుమంది ప్రముఖులు ఈ ఆహ్వానాన్ని బలపరుస్తు లేఖలు వ్రాయుచున్నారనియు హిందుపత్రిక లండను విలేకరి తెలుపుచున్నాడు.

బ్రిటనులోని పెక్కు మహిళాసంస్థలు, ప్రభుత్వులకుటుంబములలోని స్త్రీలు మరి అనేకమంది ప్రముఖులు ఈఆహ్వానాన్ని బలపరస్తున్నారు. వీరిలో కొంతమందికి సరోజినీనాయుడుగారితో పరిచయమున్నది. ఇందులకు అనుభర్త్సలను భరింప మరికొందరు సంసిద్ధత తెలుపుచున్నారు. భారతీయుల నిజాభిప్రాయములను స్పష్టముగ తెలుపుటకు శ్రీమతి సరోజినీనాయుడుగారు అన్నివిధముల అర్హురాలనియు, ఇది జరిగిన ప్రస్తుతం వ్యాపించియున్న అపోహలు అంతమొంది భారతదేశమున నేర్పడిన అవస్థంభన అంతమొందవచ్చునని యు పలువురు నమ్ముచున్నారు.

బ్రిటనులో పెక్కుమంది ప్రముఖులు ఇట్టి అభిప్రాయములు తెలుపుచున్నను ఈ అభిప్రాయమును ఇండియాప్రభుత్వమువారు నిరాదరింపవచ్చునని కొందరు తలచుచున్నారు. శ్రీమతి నాయుడుగారు భారతదేశంలోనే ఉపన్యాసముల నివ్వకూడదని ఉత్తరువులు గావించిన ప్రభుత్వం లండనులో ఆమె ఉపన్యాసములనిచ్చుటను సహించునా అని కొందరు సందేహమును తెలుపుచున్నారు. శ్రీమతి సరోజినీనాయుడుగారికి కేబిలు ద్వారా ప్రథమమున పంపబడిన ఆహ్వానం బొంబయిలో ఒక పెద్ద హోటలుఅడ్రెసుకు పంపబడెననియు, మనిషి దొరకలేదను మరాతో ఈ కేబిలు బట్వాడాకాక తిరిగి వచ్చినదనియు తెలియుచున్నది. రెండవ పర్యాయం పంపబడిన ఆహ్వానానికి ప్రత్యుత్తరానికై లండనులోని ప్రముఖులు ఆతురతతో ఎదురుచూచుచున్నారు.

అంతర్జాతీయ కార్మిక సభ

భారతీయ కార్మిక ప్రతినిధులు

4 (స్వకీయ విలేఖరి)

న్యూఢిల్లీ, మార్చి 19:

ఫిలడెల్ఫియాలో ఏప్రియల్ 20 వ తేదీన జరుగనున్న అంతర్జాతీయ కార్మిక మహాసభకు భారతీయ కార్మిక ప్రతినిధులుగా జమ్నాదాస్, అస్ఫాక్ అలీ, భోల్‌గారులను పంపుటకు ఇండియా ప్రభుత్వం వారు నిర్ణయానికివచ్చినట్లు తెలియుచున్నది. భోల్‌గారు తి ఇప్పుడు అమెరికాలోనే వున్నారు.

జమ్నాదాస్ మెహతా, ఆస్ఫాక్ అలీగార్లిద్దరూ ఇండియన్ లేబర్ ఫెడరేషనుకు చెందినవారే. ట్రేడ్ యూనియన్ కాంగ్రెసుకూ, లేబర్ ఫెడరేషనుకూ మధ్య అంగీకారం కుదరనందున ఇండియా ప్రభుత్వం ఇలాచేసిందని తెలియుచున్నది. వచ్చేసంవత్సరం ట్రేడ్ యూనియన్ కాంగ్రెసునుంచి ప్రతినిధులను పంపుతారు. ఇలా ఒకసంవత్సరం ఒక సంఘమునుంచీ, మరోసంవత్సరం మరో సంఘమునుంచీ పంపుతామని ప్రభుత్వాభిప్రాయం.

మహీంద్రా, మిల్ వోర్కర్‌గారలు, యజమానుల తరఫున ఈ సిలంట్రీగూ కాన్ఫరెన్సుకు పంపబడుదురు.

ఎం. ఎల్. ఎ. ను ఎత్తుకు పోయారు!

బెంగాల్ గవర్నమెంటు చీఫ్‌విప్ ఆరోపణ

కలకత్తా, మార్చి 18:—

తనపార్టీ సభ్యుణ్ణి ఒక ప్రతిపక్షసభ్యుడు కార్లో ఎక్కించుకొని ఎక్కడికో తీసుకుపోయి వోటింగు అయిపోయాక వదలిపెట్టాడని బెంగాల్ ప్రభుత్వ చీఫ్‌విప్ ఫజ్లూర్ రహ్మాన్‌గారు బెంగాల్ అసెంబ్లీలో ఇవాళ ఒక ఆరోపణ చేశారు.

సభవారి హక్కులకు సంబంధించిన దీ విషయమని ఆయన చెప్పారు. ఆ గవర్నమెంటు పార్టీ సభ్యుడు హరిజన్ రోడ్డులో నిన్న మధ్యాహ్నం వెడుతూండగా ప్రతిపక్షసభ్యుణ్ణి కలుసుకున్నాడని అతను తనను కార్లో ఎక్కించుకొని ఇంకో ప్రతిపక్ష సభ్యునింటికి గొనిపోయి నిర్బంధంలోవుంచి రాత్రి 10 గంటలకు బయటకు వదలాడనీ, అతడు వ్రాసిన పుత్తరాన్ని సభలో విప్ చదివి వినిపించి ఈ విషయాన్ని విచారణ చేయించవలసిందిగ కోరాడు. ప్రతిపక్షవర్గం తరఫు సంతోష కుమార బాసు, డా॥ నళినాక్షసన్యాల్‌గారలు స్పీకరు నిర్ణయమిచ్చే పూర్వం తాము చెప్పే విషయాలను వినగోరారు. ఇది ప్రివిలేజ్ కమిటీకి పంపవలసిందీ లేందీ తాము నిర్ణయిస్తామనీ తమ నిర్ణయాన్ని సోమవారం తెలుపుతామనీ ఇదే గనుక నిజమైతే ఇది క్రిమినల్ నేరఘాతుం దనీ స్పీకరు చెప్పారు.

అఖిలపక్ష సమావేశం

అనలు జరక్కనే పోవచ్చు

అలహాబాద్, మార్చి 18:—

రాజా మహేశ్వరదయాళ్ సేఠ్‌గారు నేటి సాయంకాలం మాళవ్యాజీని కలుసుకొని, వారు లక్నో, ఢిల్లీలోనూ గావించిన సంప్రదింపుల వివరములను నివేదించిరనీ తెలియుచున్నది. అతఃపూర్వం సేఠ్‌గారు సప్రూగార్నికూడా సందర్శించారు. మాళవ్యాజీ ఆహ్వానాన్ని అనుసరించి రాజగోపాలాచారిగారు త్వరలోనే ఇచ్చటకు వచ్చెదరని తెలియుచున్నది.

త్వరలోనే నిష్పక్ష నాయకుల సమావేశం జరుగబోతోంది కనుకనూ, మహేశ్వరదయాళ్ సేఠ్‌గారి సంప్రదింపుల ఫలితముగనూ, మాళవ్యాజీ ఈ సమావేశమును జరుపుటయే మానివేయవచ్చునని తెలుస్తోంది.

లండనునుండి రూ 10000

లండను, మార్చి 18:—

ఇండియా సహాయ సంఘంవారు కరువు సహాయానికై మరొక రూ 10000 ఎన్. ఎం. విజయలక్ష్మి పండిటుగారికి పంపిరి.

రుమేనియాకు బ్రిటన్ హెచ్చరిక

"రాజీకి అంగీకరించకపోతే నామరూపాలు లేకుండాపోతుంది

లండన్, మార్చి 18:

రష్యన్ సేనలు డ్నిస్టర్ నదిని చేరినవను వార్తను ప్రసారం చేసి నేడు బి. బి. సి. రుమేనియా ప్రజలకిక్రింది హెచ్చరికను చేసింది.

"పరాజయకాలము సమీపించిందని ఈ వార్త రుమేనియాకు తెల్పుతుంది. జర్మన్ రక్షణ, దాంతోబాటుజర్మనీ అజేయం అనే భ్రమ ఎగిరిపోయింది; జర్మనీతో సంబంధాన్ని వదులుకోకపోతే, స్వతంత్రదేశంగా వ్యవహరింపబడడానికి గల హక్కును రుమేనియా పోగొట్టుకుంటుంది. రుమేనియన్ ప్రజ లంతా వాస్తవికపరిస్థితులను గమనించాలి. ఒక్కనిమిషం ఐనా ఆలస్యం కూడదు."

బెస్సరేబియాలో ప్రయాణనిబంధనలరద్దు

లండన్, మార్చి 18:—

బుకారెస్టునుంచి హంగేరియన్ టెలిగ్రాఫ్ ఏజన్సీ ఇలా ప్రకటిస్తోంది. "బెస్సరేబియా, బుకోవినా, మున్నగు రాష్ట్రాల ప్రజలు రైళ్లమీదగాని, బస్సులమీదగాని, ఆయా జిల్లాలలోపల అధికారుల అనుమతితో అవసరం లేకనే ప్రయాణం చేయవచ్చును. ఈ విషయమై రైల్వే అధికారులు రుమేనియా సైనికోద్యోగులతో చర్చించి ఈ నిర్ణయానికి వచ్చినారు. ప్రత్యేక అనుమతి లేకనే బెస్సరేబియా బుకవినాప్రజలు దేశం లోపలిభాగంలోకి కూడా ప్రయాణం చేయవచ్చును. తిరిగి రావడానికిమాత్రం ఆచూకీ తెల్పే కాగ్జు ఒకటి గావాలి."

జర్మన్ ప్రజలకు అమెరికా హెచ్చరిక

వాషింగ్‌టన్, మార్చి 18:—

బర్లిన్‌పై అమెరికన్ విమానాలు దాడి జరిపినప్పుడు బాంబులనేగాక కొన్ని కరపత్రములను కూడా వేసెనట.

అమెరికావైమానిక బలాభివృద్ధి అయిందని హెచ్చరిస్తూ ఆకరపత్రంలో జర్మన్ ప్రజల కొక హెచ్చరికకూడా చేయబడింది.

"హిట్లర్ జర్మన్ ప్రజలను బానిసలుగా చేసినాడు. హిట్లరు యుద్ధంకోసరం ప్రజలు బానిసలుగా పనిచేయాలి" అని తెల్పుతూ జర్మన్ ప్రజలను బానిసలుగా చేయు ఉద్దేశ్యం మిత్రమండలికి లేదని ఇదివరకు రూజ్‌వెల్ట్ గావించిన ప్రకటనను ఈ కరపత్రాలు జ్ఞాపకంచేశవట.

రైలు పెట్టెలో 7 గురి మరణం

రట్లం, మార్చి 18:—

సరిహద్దు మెయిలు యీ పేమనుకి వచ్చు సరికి 2.వ తరగతి పెట్టెలో ఏడు శవాలుండెను. అందొక స్త్రీ 4 గురు బిడ్డలుకలరు. అందరు భారతీయులే. ఇంజను తరువాత నాల్గవదిగా నున్న ఆపెట్టెనుండి పొగవస్తుండగా స్టేషను అధికారులు అన్నివైపుల కిటికీలు తలుపులు వేసియుండుటచే పగులగొట్టి శవాలను పైకి తీసిరి.

మ॥ రా॥ మద్యనిషేధం తొలగింపు

నాగపూరు, మార్చి 18.—

మధ్యరాష్ట్రంలో కాంగ్రెసు మంత్రివర్గం మూడు ప్రాంతాలందు మద్యనిషేధం అమలు జరిపిరి. అందొక ప్రాంతమునుండి నిషేధం తొలగించుటకు గవర్నరుగారు ఒక చట్టమును ప్రకటించిరి.

కాసినో రైల్వేస్టేషను మిత్రసేనల వశమైనది

లండను, మార్చి 18:—

"దక్షిణరంగాన కాసినో పట్టణ మధ్యభాగంలో తీవ్రపోరాటం సాగుతోంది. ప్రచండమైన పోరాటం జరిగాక కాసినో రైల్వేస్టేషను పడిపోయింది. పట్టణం మొండిగోడలమధ్య ఇంకా బాగా పోరాటం జరుగుతూనే వుంది" అని కాసినోపోరాటాన్ని గురించి జర్మను ప్రకటన చెబుతోంది. మిత్రప్రకటన ఇట్లా వుంది. కాసినో రంగంలో గట్టిగా పోరాటం జరుగుతోంది. విమానబలం, టాంకుబలం, కాల్బలం పట్టణంపై తీవ్రంగా విజృంభించి శత్రు నిరోధశక్తిని అంతంచేస్తున్నాయి. పట్టణనైరృతిభాగాన పశ్చిమ కొండలనుంచి శత్రువు పోటు వేస్తున్నాడు. అష్టమసేన పంచమసేన దళాలు యుద్రతీరంలో గస్తీ దుర్గాలలో ముసిగియున్నాయి.

ఉ. బర్మాలో మిత్రకేంద్రస్థాపన

బ్రిటను అమెరికాసేనల సాహసచర్య

న్యూఢిల్లీ, మార్చి 18:— మిత్రవిమానాలు దాడిజరిపి ఉత్తర బర్మాలో ఒక స్థావరాన్ని ఏర్పరచుకొన్నారని అధికార ప్రకటన తెలుపుతోంది.

18 వ జపానుసేన వెనుకభాగాన్న బ్రిటిషుసేనలు దిగగలవేయి. ఇదివరకే హూకాంగ్‌లోయలో స్టిల్వెల్, మెరిల్ సేనాస్థలు జపానుసేనలపై పెద్దవత్తిడి తెచ్చివున్నారు సేనలు, సరంజామా సక్లయిలూ అన్నీ విమానాలద్వారా మిత్రులు అరణ్యమధ్యానికి జేరవేశారు. 12 రోజులుగా లారక్కడ మకాం జేస్తున్నారు. అయినా శత్రుసేనలతో భూమిపై యుద్ధం అక్కడ ప్రారంభం కాలేదు. రానున్న పోరాటానికి మిత్రసేనలు సంసిద్ధంగా వున్నాయి.

అకస్మాత్కంగా దిగటంవల్ల పెద్దరిజయాన్ని మనం చూశాం అని ఆగ్నేయ ఆసియా కమాండు అధికారి ఒకడు చెప్పాడు. మాన్యూన్ ఆస్టే దూరంలోలేదు. పవనాలవల్ల దండయాత్ర సంరంభం పెద్దఎత్తున సాగకపోవచ్చు. ఇక్కడి యుద్ధం కొంతవరకు బిరోపాలోని మార్పులపై గూడా ఆధారపడివుంటుంది.

అత్తమామల క్రౌర్యం!

కరాచీ, మార్చి 18:

దొంగిలించింది పాపలా! అదైనా అత్తమామల అవమానమే! అందుకని పాపం 15 సంవత్సరాల పిల్ల నానా బాధలూ పడాల్సివచ్చింది! అత్తమామలు పిల్లభర్తను కూడకట్టుకొని ఈ అఘాయిత్యాన్ని చేశారు. ఈ హింసనువర్ణించుతూ ప్రధానకోర్టు న్యాయమూర్తి ఇలా అన్నారు: "ఇలాటి హింసచరిత్రయందు జరిగియుండనేలేదు." జూరీ తీర్పుతో అంగీకరిస్తూ జడ్జీగారు ఈ ముగ్గురు ముద్దాయిలకూ ద్వీపాంతరవాసశిక్షను విధించారు.

పారిశ్రామికాభివృద్ధి

సర్ విశ్వేశ్వరయ్యగారి సూచనలు

నాగపూరు, మార్చి 18:—

చతుర్థ అ. భా. ఉత్పత్తిదార్ల సంఘ సభలో సభ్యక్షోపన్యాస మొసంగుచు యుద్ధానంతర పునర్నిర్మాణమునకై తయారు చేయు ఎట్టి ప్రణాళికలో నైనను భారతదేశము పారిశ్రామిక దేశముగా చేయు విషయము అత్యంతప్రాధాన్యము వహింపవలెనని సర్. విశ్వేశ్వరయ్యగారు చెప్పిరి.

ఈ దేశములో భారత పరిశ్రమలను స్థాపించి, పోషించువిషయమున ప్రభుత్వమువారవలంబించిన వైఖరిని విశ్వేశ్వరయ్యగారు విమర్శించి యిట్లు చెప్పిరి:—

త్వరలో భారతదేశమునకు అధినివేశ ప్రతిపత్తి యొసంగబడునని 1917 సం॥ లగాయతు వాగ్దానములు చేయబడుచుండెను. కనుక, తమ పరిశ్రమలను వృద్ధిచేసుకొనుటకు కనడా ఆస్ట్రేలియాలకు గల సౌకర్యములు మనకుగూడ నుండవలెననుకొని బ్రిటిష్ ప్రభుత్వంవారు ఆక్షేపింపజాలరు. ఆర్థిక విషయములలో నవలంబించుచున్న కార్యవిధానములను ప్రభుత్వమువారు మార్చుకొనవలెనని వారు కోరిరి.

15 సంవత్సరముల ప్రణాళిక విషయమై ప్రస్తావించుచు, అధికారులను, పునర్నిర్మాణకమిటీలను సూచించిన అతుకుల బొంతలవంటి విధానములకంటె ఈవిధానము చాల బాగుండెననియు, ఇంతవిషయజాలము తమయెదుట నుండుటచే సదరు కమిటీలు తాను గావించు తుది సూచనలలో పారిశ్రామికాభివృద్ధికి తగినంతప్రాముఖ్య మొసంగవలెననియు చెప్పిరి. 15 సంవత్సరముల ప్రణాళికను తయారుచేసినవా రనుసరించినసూత్రములు నిర్దుష్టములైనవనియు, భారతీయులలో నత్యధికసంఖ్యాకులు వాని నాచరింతురనుట నిశ్చయమనియు చెప్పిరి.

ఆర్థికపునర్నిర్మాణమునకై సర్ విశ్వేశ్వరయ్యగారు ఏ సంఘ ప్రణాళిక నొకదానిని సూచించిరి.

(అ. ప్రె)

గఫూరుఖానుగారికి దెబ్బలు

పిషావరు, మార్చి 17:—

ఖాను అబ్దుల్‌గఫూరుఖానుగారు అరెస్టయినపుడు వారికి 6 చోట్ల వారివంతబట్టలు తగిలినవని అసెంబ్లీలో పార్లమెంటరీ కార్యదర్శి ప్రశ్నోత్తరముల సమయమున చెప్పిరి.

రిక్తులేమనుల ప్రకారం శిక్షింపబడిన 774 లో 761 మంది విడుదల చేయబడిరి.

ఆంధ్ర వైమానికుని సాహసచర్యలు

బర్మారంగంలో విమాన దాడి

మద్రాస్, మార్చి 19:—

గుంటూరుజిల్లా హొంగోలుకు చెందిన బి. ఆర్. రావు అనే 29 సంవత్సరముల యువకుడు భారత వైమానిక దళంలో చేరి ఇప్పుడు బర్మాదండయాత్రలో పాల్గొంటూ జపాన్ సరఫరామార్గముల ధ్వంసంచేస్తూ ఎక్కువఉత్సాహాన్ని పొందుచూవున్నాడు. గుంటూరు జిల్లానుంచి వైమానికదళంలో చేరడానికి తానే మొదటివాణ్ణని అంటూ తన పనిని గురించి ఇలా చెప్తున్నాడు.

"పశ్చిమోత్తర సరిహద్దులలో ఇదివరకు పనిచేసినాను. కాని సుందరమైన ఈ అడవులతో కూడిన బర్మాపై పనిచేయడం నాకు ఆనందదాయకంగావుంది.

"ఇదివరకు చాలా దఫాలు వైమానిక దాడులలో పాల్గొన్నాను. మొన్నీ మధ్య నే ఒక రోడ్డు వెంట వెళుతూవున్న జపాన్ బండ్లను చూచాను. ఆపళంగా వాళ్లపని పట్టాను. అంతా బళ్లలోనుంచి దిగి పారిపోయారు. కొంతమంది చనిపోయారు. (అ. ప్రె.)

మూడోయుద్ధం

వెండలువిల్కీ అభిప్రాయం

న్యూయార్కు, మార్చి 18:

వెండలువిల్కీగారు పారిసు అఫేర్సు అను అమెరికా ఏప్రిలుసంచికలో యిట్లు వ్రాసిరి.

"అమెరికాప్రభుత్వం శక్తివంతమగు అంతర్జాతీయసంస్థను బలమునుపయోగించ సంకల్పించినదానిని స్థాపిస్తేగాని మూడోయుద్ధం తప్పదు. ఈ శక్తిని శాంతిప్రియులగు యితర దేశాలతో కలసి స్థాపించాలి. అట్టి అంతర్జాతీయ సంస్థ ప్రపంచంలో అన్ని జాతుల రాజకీయార్థిక హక్కులను కాపాడగలశక్తి కలిగియుండాలి- ఇట్లా చేయకుంటే గత యుద్ధానంతరం పాతికేండ్లక్రిందట విఫలమయినట్లే అమెరికా విఫలయత్నమగును.

ఈ శతాబ్దారంభంనుండి అమెరికా తన జాతీయ వ్యవహార నిర్వహణ దీక్షతను గోల్పోయింది"

గుర్తువేయబడిన వస్త్రాలు

అమ్మకానికి యింకోనెల గడువు

బొంబాయి, మార్చి 18:—

టెక్‌స్టైయిలు కమిషనరు యిట్లు ప్రకటించిరి. రవాణా సౌకర్యాలు లేనందున, 1948 డిశంబరులో గుర్తువేయబడిన నూలు వస్త్రాలబేళ్లు విప్పుటకు 1944 ఏప్రిలు 30 వరకు గడువొసంగబడెను.

కంట్రోలుగూర్చి సభ

కంట్రోలు ధరలకు మించకుండానే అంతటను నూలు వస్త్రాలు విక్రయించుటకు తగు యేర్పాటులు ఆలోచించుటకై వచ్చే వారం బొంబాయిలో టెక్‌స్టైలు కమిషనరుగారి అధ్యక్షతను ఒక సభ జరుగును. ఆ సభకు అన్ని రాష్ట్రాల సంస్థానముల ప్రభుత్వ ప్రతినిధులు వత్తురు.

నరిహద్దురాష్ట్రం ఒప్పుకోదు

పిషావరు, మార్చి 18:—

అన్నిరాష్ట్రాలలోని శాసనసభ్యులు కలసి ప్రస్తుత రాజకీయ ప్రతిష్టంభనం గూర్చి చర్చించాలను మదరాసు సూచనకు సరిహద్దు కాంగ్రెసు పార్లమెంటరీ పార్టీ అంగీకరించలేదు.

పెర్షియా ప్రధాని రాజీనామా

టెహరాను, మార్చి 18:—

పెర్షియా ప్రధానమంత్రి అలీఘోలీగారు తన మంత్రివర్గమండలిరాజీనామాలను నేడు షాగారికి అందజేసిరి. క్రొత్తశాసనసభ యేర్పడగానే ప్రాతమంత్రివర్గం రాజీనామా నిచ్చుట పెర్షియాలో ఆచారం. క్రొత్తమంత్రివర్గం త్వరలో ఏర్పడును.

లండను, మార్చి 18:—

మిత్రబాంబర్లు నిన్న బియన్నా నెసినా తైలబంతెర, మాంటె పెస్కాలి, ఫ్రాసినాన్, ఫెరెంటినో ప్రాంతాలపై బాంబులు వేసినయి. 9 శత్రువిమానాలు నాశనమైనయి. 11 మిత్రవిమానాలు కనిపించటం లేదు.

S. S. S.

మీరు భారతమాతకు

ప్రియమైన పుత్రులేనా!

అయితే,

దాన్ని రుజువుచేయటానికి

నేషనల్ సేవింగ్సు సర్టిఫికెట్లు కొనండి.

S. S. S. 15

నోటీసులు

బెజవాడ మునిసిపాలిటీ

కార్టు స్టాండుకు 1944-45 సం॥నకు గుడులు వసూలుచేసుకొనే హక్కు 24-3-44 తేదీ మ॥ 2 గం॥లకు మునిసిపల్ ఆఫీసువద్ద వేలములో అమ్మబడును. వివరములు మునిసిపల్ ఆఫీసులో తెలిసికొనవచ్చును.

కమీషనరు,
బెజవాడ మునిసిపాలిటీ.

శ్రీకాకుళం సబుజడ్జికోర్టులో
O. S. 46/39 E. P. 92/42.

వాది:—పాలకోడేటి సీతారామమ్మ.
ప్రతివాదులు:—రావుపల్లి బలరామస్వామి వగైరాలు.

వేలం యిస్తియారు దాఖలా ప్రతి వాదులు తాలూకా కూనేరుగ్రామంలోని పెట్టు, పల్లం మెరక వగైరా యి 1887-50ట్లు భూములు శ్రీకాకుళం సబుకోర్టుయెదుట తే 21-4 44 దీ పుదయం గ 10 ల లగాయతూ వేలం కాబడును. పాడెదలచుకున్నవారు వివరములు పైకోర్టు నాజరుగారి ఆఫీసులోగాని, వాది ప్లీడరుగారి ఆఫీసులోగాని తెలుసుకొనవచ్చును.

శ్రీకాకుళం, 15-3-44. | వెంట్రాప్రగడ సూర్యారావుపంతులు, వాది వకీలు.

టెండరు నోటీసు

విశాఖపట్నం జిల్లాబోర్డు సెంట్రల్ ఆయుర్వేదం భైషజ్యకొరకు ముడిపదార్థములు మొదలగునవి 1944-45 వ సంవత్సరమునకు సప్లయిచేయుటకు 30-3-44 వ తేదీ సాయంకాలము 3 గంటలవరకు సీల్డు టెండరులు తీసికొందురు. టెండరులకు కావలసిన మరతులున్నియు విశాఖపట్నం జిల్లాబోర్డు ప్రెసిడెంటువారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

ప్రెసిడెంటు,
డిస్ట్రిక్టుబోర్డు, విశాఖపట్టణం

ప్రకటన

తెనాలి మునిసిపాలిటీ

మద్రాసుజిల్లా మున్సిపాల్టీలఆస్తులోని శె 80 క్రింద **తెనాలి మునిసిపాలిటీలో ఆస్తి** పన్ను సామాన్య కార్యములకొరకు సంవత్సరపు ఆదాయముమీద నూటికి రు 11 లుగా హెచ్చుచేసినట్లు మద్రాస జిల్లా మునిసిపాలిటీల ఆక్టు శె. 78 (3) ప్రాదిగా క్రింద 17-1-44 తేదీగల గుంటూరు జిల్లా గజెటులో ప్రచురణకాబడి ది 9-3-44 తేదీగల నెం 477 రు కౌన్సిలు తీర్మానములో ఖాయపరచబడినదిగాన ది 1-4-1944 నుంచి ఆస్తిపన్ను సామాన్యకార్యములకొరకు ఆదాయముమీద నూటికి రు. 11/- చొప్పున విధించబడును. ఇదిగాక, మురుగునీటిపన్ను నూటికి రు 3/- లున్నూ, పాకీపన్ను నూటికి రు 2/- లున్నూ, పైచెల్లుపై నూటికి రు. 11/- చొప్పున విద్యపన్ను విధింపబడును.

మున్సిపల్ ఆఫీసు, తెనాలి, 15—3—44 | (సం.) హెచ్. ఎ. ఖాన్, కమీషనరు, తెనాలి మునిసిపాలిటీ.

వేలము నోటీసులు

విజయనగరం యస్టేటులో చేరిన చోడవరం-ఎ గ్రామాలు యిలాకా దాలివలస, సంపాలెం, వెంకటపతిరాజుపేట, రెంద్రయ్యపేట, అల్లిదేవరపల్లి, వైవాడ మొదలగు గ్రామాదులతాలూకా బంజరు భూములు సుమారు యం. 1,411-0 కెంట్లు విస్తీర్ణముగలవిన్నీ, చోడవరం ఇ-రాణా యిలాకా రాయపురాజుపేట, సీనుపాల్లి, గుడ్డిపల్లి, పట్టబంధ, గాంధ, పోలేపల్లి మొదలగు గ్రామాదులతాలూకా బందరుభూములు సుమారు యం 2,949-42 కెంట్లు విస్తీర్ణముగలవిన్నీ నా ఎదుట కొక్క నజరానాకు తే 29-3-44 దిని చోడవరం రాణా ఆఫీసు వద్ద బహిరంగంగా వేలం వేయబడును. కావలసిన వివరములు గదరు రాణా ఆఫీసులో తెలిసికొనవచ్చును.

(సం) కె. యస్. అనంతరామన్, ఎం. ఏ, బి. యల్. యస్. స్టేట్సు సెటిల్మెంటు ఆఫీసరు.

ఉచితము
గాఢంగా నిద్ర పట్టుటకు

అద్భుతమైన శాస్త్రీయ పరిశోధన మా "టర్టన్" వాసన మీ చిన చోగాఢంగా నిద్రపట్టుతుంది. రెండుగంటలవరకు మేలుకువరు. రెండుగంటలలోపుగా మేలు కోవాలంటే "టూక్షన్"ను వాడవలెను. ఇది హాని లేనిది.

"టర్టన్", "టూక్షన్" కొనువారికి అందమైన యాంటీకు లిథోగ్రాఫులు సెట్టు పంపబడును. టర్టన్ సీసా రూ. 2-15-0, యాక్షన్ రూ. 2-15-0. పోస్టేజి వేరు.

(2-69)
AMERICAN MAGIC HOUSE,
(A. P.) Halqa No. 22, Amritsar.

సంపాదకులసభ వార్షిక సమావేశం తీర్మానాలు

ప్రభుత్వ సమాధానం

న్యూఢిల్లీ, మార్చి 16:

మద్రాసులో గత జనవరిలో జరిగిన అ. భా. పత్రికా సంపాదకుల మహాసభ వారు గావించినతీర్మానాలకు భారతప్రభుత్వంవారు పంపిన సమాధానం ఈ కింద నివ్వగావున్నదని భారతపత్రికా సంపాదక మహాసభాధ్యక్షులు ఎస్. ఎ. బ్రెల్వీగారు ప్రకటిస్తున్నారు.

దిగుమతుల ఇబ్బందులు

"వార్తాపత్రికలకు హెచ్చు కాగితమును దిగుమతి చేయుచుటకు నాకా ఇబ్బందులింకను తగ్గలేదు. వీలున్నంతవరకు కాగితము దిగుమతి చేయించుచున్నాము. ఇకముందుకూడా అట్లనే చేసెదము. కాగితము దిగుమతి చేసుకొనుట కిచ్చిన లైసెన్సులు వున్నవీ, అన్నిముఖ్యవస్తువులకు ఎప్పుడూ వాకలలో తా వుండునని భావించరాదు. పత్రికలవారు హెచ్చుకాగితములు ప్రదర్శించు విషయము సలహాసంఘమువారి సంప్రదించి జాగ్రత్తగ భారతప్రభుత్వమువారాలోచించుచున్నారు. కాగితము తగినంత లభించినగాని అది సాధ్యపడదనుట స్పష్టం

సెన్సార్ షిప్

సెన్సార్ షిప్ సందర్భమున 1943 జులైలో వ్రాసిన వుత్తరమందలి ఈ క్రింది విషయములే పునరుద్ధరించబడినవి. "ప్రభుత్వమునకు అనుకూలముగలేవన్న కారణమునగాని, ఆటంకముగ నున్నవన్నంత మాత్రమునగాని వార్తలనుగాని వ్యాఖ్యలనుగాని సెన్సార్ చేయుట ప్రభుత్వసంకల్పం కాదు. ప్రభుత్వానికి అహితమైన విషయాలు శత్రువులకి హితమ్మాతాయనీ, ద్వారా యుద్ధయత్నాలకు భంగం కలుగుటం దనేమాట మరుగాదు. ఆ కారణంవల్ల సెన్సార్ షిప్ అవసరం దున్నది. ముందుకూడా వుంటుంది." ఇదే ఇప్పుడు గూడా ప్రభుత్వ విధానం. ఇంకో విధంగ చెప్పాలంటే రాజకీయ అభిప్రాయాలు సైనికరక్షణ అవసరము పరస్పరములు నుండవు.

వార్తలు

ఇక విదేశములనుండి వచ్చువార్తల సంబంధమున ముందు వెనుక ఆలోచించకుండా సెన్సార్ షిప్ అమలుజరుపబడినదన్న మాటకు ప్రభుత్వముగారం గీకరింపజాలరు. అవసరమని తోచినచోటనే సెన్సార్లు తప్పక నుపయోగించిరి. తమపై అధికారుల ప్రకటించియున్న సూత్రముల ననుసరించి సామాన్యముగ సెన్సార్లు వర్తింతురు. ఆయా సందర్భములలో తమకు వుచితమని తోచితిని గూడా నిర్ణయము లివ్వకతప్పదు. కారపాటు ఎవరికిగానీ సమాదవశమున నుండవచ్చును. అందువల్ల వారు నిరంకుశముగనగాని, చిత్తమువచ్చినట్లుగాని వ్యవహరించి రనజాలము. కత్తిరించినవార్తలను కారణములు సహితము కేంద్రసలహాసంఘమువారి ఎదుట నుంచరలేనను సూచనను భారతప్రభుత్వమువారు మోదించ లేకపోయినందుకు విచారించుచున్నాను. ప్రభుత్వమునకు, పత్రికలకు తగాదాలు వచ్చినసందర్భమున ఉపకరించుటకు కీసలహాసంఘములు సృష్టించబడినవి. భారతదేశమునుండి బయటకుపోవు వార్తలు భారతదేశమందలి పత్రికల నేవిధముగన బాధించవు. ఆ వ్యవహారములు రహస్యవిషయములు బయటనుంచి వచ్చు వార్తలు ఒకసారి పరిశీలింపబడి పంపబడినవనుటచేత మరి పరల కత్తిరించు సంఘటనలు సాధ్యమైనంతవరకు తగ్గించుటకు ప్రభుత్వము వారు హతులే. ఒక్కొకటి భారతదేశ పరిస్థితులు పరిశీలించి మరల సెన్సార్ చేయవలసిన అవసరము వుండవచ్చును. ఒక్క విషయము మాత్రము ప్రభుత్వమువారు స్పష్టముచేయుచున్నారు. అహితముగ నున్నంత కారణమున మాత్రము ఏ వార్తనుగాని అణగద్రొక్కరు.

పార్లమెంటు చర్చలు

ఇక పార్లమెంటు చర్చల రిపోర్టుల సందర్భమున ఒకటి రెండు సంవత్సరములలో తప్ప ఎప్పుడుగాని సెన్సార్ షిప్ అమలుజరుపబడలేదు. తీర్మానముయొక్క వుద్దేశ్యమును ప్రభుత్వమువారు సక్రమముగ అర్థము చేసుకొనినారు. ఇకముందు అకారణముగ సెన్సార్ అమలుజరుగ కుండనుండునట్లు చూడగలరు.

పత్రికా సలహా సంఘాలు

సలహాసంఘములను ప్రభుత్వమువారు అన్ని రాష్ట్రములందును సంప్రదించలేదని సర్వసాధారణ దెలిపియుండిరి. సలహాసంఘమును ప్రభుత్వమువారు సక్రమముగ వుపయోగించి లేకపోయిరని మహాసభ వారు నొక్కి తెలిసందుకు ప్రభుత్వమువారు వగచుచున్నారు. తప్పు జరిగినది అనిన మాత్రము అంగీకరింపలేము. విస్తీర్ణరాష్ట్రములయందున్న సలహాసంఘములు ప్రభుత్వము ఎదుట ఒకే విధముగ వర్తించి గున్నచో ప్రభుత్వ వైఖరిగూడా సర్వత్రా ఒకే విధముగ నుండియుండును.

రాజ్యాంగ కారణములవల్ల భారతదేశమందలి అన్ని రాష్ట్రములకు భారతి ప్రభుత్వమువారు బాధ్యతను స్వీకరించజాలరు. ఇప్పటివలెనే సామాన్య సూత్రాలు రాష్ట్రప్రభుత్వాలు అనుసరించేట్లు చూస్తూ, అ. భా. ప్రాధాన్యంగల వ్యవహారాలపట్ల శ్రద్ధ వహించి పనిచేస్తూ వుంటారు. ఆయా రాష్ట్రాల సౌకర్యాలను బట్టి అమలు స్వరూపము మారుతుంది. ఇక భారతసంపాదకులు యథేచ్ఛగా విదేశములందు సంచారము చేయుటకు పాస్ పోర్టు లిప్పించు విషయమున ఆ యా దరఖాస్తుల మంచి చెడ్డల బట్టి అనుమతి నిచ్చెదము. ఇటీవల మహాసభ తరఫున ప్రతినిధులు విదేశములలో సంచారము చేయదలచినచో ఇంతకన్న స్పష్టమగు సూచనలు చేసినచో ప్రభుత్వము వారాలోచింతురు.

శ్రీ కె. శ్రీనివాసనుగారు తిమ వుద్యోగకాలమున సౌమనస్యమున్న ఎంలేమా కృషి చేసిరని భారతప్రభుత్వమువారు గూడా వారి సేవను ప్రశంసించుచున్నారు.

చేనేత పరిశ్రమ: ప్రభుత్వము

గుంటూరు జిల్లా చేనేతకారుల సంఘపు విజ్ఞప్తి

తెనాలి, మార్చి 15:

గుంటూరు జిల్లా చేనేతకారుల సంఘము యొక్క కార్యకర్తలు నేడు సంఘాధ్యక్షులైన రంగనాయకులుగారి అధ్యక్షతక్రింద సమావేశమాయెను. మొదట కస్తూరిబాయి గాంధీ మరణమునకును, చేనేత గాంధ్ర శాయకుడైన వేరయ్యగారి మరణమునకును సంతాపము వెల్లడింపబడెను. పిమ్మట చేనేత పరిశ్రమకు సంరక్షణ కలిగించుటకై మిల్లుబట్టల ఉత్పత్తిని తగ్గించుటకై ప్రభుత్వమువారు ఒక శాసనము చేయవలెననియు, ఇప్పటున్న చేనేత సంఘమువారు సదరుకీర్తిగా సంరక్షణ ఇవ్వలేరనియు, ఒకవేళ ఇందుకై ఇంకొకసంఘము నేర్పరచుపట్ల దానికి చేనేతగాంధ్ర ప్రతినిధులను మాత్రమే నియమింపవలెననియు కోరబడెను. తరువాత మద్రాసు బట్టలవర్తకుల కంట్రోల ఉత్తరువునుండి చేనేతబట్టల వర్తకులను మినహాయించి వారికి నూలును ఇతర ఆహారపదార్థములను తక్కువధరలకు సప్లయిచేయవలెనని తీర్మానము చేయబడెను.

రాజమహేంద్రవరము

మార్చి 16: — తూర్పు గోదావరి జిల్లా కమర్షియల్ మ్యూజియము సాంవత్సరికసభ, నిత్రమహాలులో మార్చి 15 వ తేదీని జిల్లా కలక్టరు రావుసాహెబు యస్. రాఘవేంద్రరావుగారి అధ్యక్షతక్రింద జరిగెను.

15 వ తేదీ సాయంకాలము పీఠికాపురపుమందిరములో శ్రీ కుక్కుటేశ్వరస్వామిగారి అధ్యక్షతక్రింద హిందూదేశపత్రికల గురించి శ్రీ కాళీపట్నపు కొండయ్యగారు ఉపన్యసించిరి.

మార్చి 16 వ తేదీ సాయంకాలము క్రిత్రమహాలులో రాజమండ్రి బట్టల వర్తక సంఘమువారు, టెక్స్టైయిల్సు కమీషనరు శ్రీ యస్. వెంకటేశ్వరన్ గారికి అల్పాహారవిందు నొసంగిరి. శ్రీ తటవర్తి సీతారామశాస్త్రిగారును, తదితర బట్టలవర్తకులును తమ కష్టములను కమీషనరుగారికి విన్నవించిరి. బట్టల వర్తకుల కష్టములగురించి జాగ్రత్తగా విచారించెదమని కమీషనరుగారు నుడివిరి. జిల్లా కలక్టరుకూడ సభకు విచ్చేసిరి.

(స్వ. వి.)

కాకినాడ

శ్రీకాకుళం డివిజనల్ పైలోన్ రిలీఫ్ కమిటీవారు కమిటీ వైస్ ప్రెసిడెంటు శ్రీ పెల్లా నర్సింహం నాయుడుగారియధ్యక్షతన 16 వ తేదీ సమావేశమై డివిజన్‌లోని వివిధ పిర్కాలకుజరిగి తుపాను బాధితుల కష్టనష్టములు కండ్లారచూచి వ్రాసినసంయుక్త కార్యకర్త రిపోర్టును ఆమోదించి ప్రశంసించిరి.

శ్రీకాకుళం డివిజన్‌లోని తుపాను కలిగిన ప్రాంతములు, చీపురుపల్లి తాలూకాలోని ఐదు ముఖ్యముగా తాలూకా గ్రామములలో బియ్యంకొంత మిక్కుటముగా నున్నందున ప్రభుత్వంవారు వెంటనే చవుకధరలకు బియ్యం అమ్మే డిపోలను పెట్టించవలెననియు డిపో సభవారు తీర్మానించవున్నారు.

డివిజనులోని తుపాను బాధితులకు వెదురును కొని పంచుటకై యీ కమిటీవారి దగ్గరలో తీర్మానించిన రు 5000 లు గాకుండ రు 8000/-లు ఖర్చుపెట్టి యింకా మరొకన్ని వెదుర్లనుకొని పంచుటకును తగినన్ని డబ్బులు లభించేటట్లు ప్రభుత్వంవారు సహాయపడి తక్కువధరకు యిప్పించవలయునని కూడ తీర్మానించిరి. ఈ వెదుర్లను యీ కమిటీవారిచే తయారుచేయబడిన లిస్టు ప్రకారము పంచుటకు తీర్మానించబడెను.

తాడేపల్లిగూడెం

ఇచ్చటి పంచదార మిల్లులు సేలు వర్తకులు తమకు సప్లయికాబడిన సరకును గన్నమెంటువారికే నిర్ణయింపబడిన ధరకు అమ్మెదమని హెచ్చుధరలకు అమ్ముకొనుట కలదని యీ గ్రామములోని చిల్లర వర్తకులకు అమ్మకపోవుచుండుటవల్ల యెచ్చటను పంచదార దొరకక ప్రజలు చాల యిబ్బందిపడుచున్నారు.

రాష్ట్రవార్తలు

(మా విలేఖరుల వద్దనుండి)

రాజకీయ ఖైదీలు

తెనాలి, మార్చి 18:—

తెనాలి డిటెన్యూలు శ్రీ చిరతమనేని భావయ్యచౌదరి, శ్రీ మోటుపల్లి బాబురావు, శ్రీ బొడ్డపాటి సుబ్బారావుగార్లు తంజావూరు జైలునుండి ఏ మరతులులేకుండ విడుదలగాబడి నిన్నటిరోజున తెనాలికి వచ్చిరి.

శ్రీ నేతి చలపతిరావు (కాంగ్రెసు), ప్రతాపరామసుబ్బయ్యగారు (కమ్యూనిస్టు) గార్లు జైలునుండి విడుదలకాబడి గుంటూరుకు 16 వ తేదీని వచ్చేశారు. ఒక సంవత్సరము శిక్షపూర్తి అనుభవించినతరవాత శ్రీ పొడ్డుపల్లి వెంకటసుబ్బయ్యగారు బళ్ళారి అల్లిపురం జైలునుండి 15 న విడుదలకాబడిరి.

శ్రీ కన్నెగంటి సూర్యనారాయణమూర్తి చౌదరిగారికి (డిటెన్యూ) పెరోలు విడుదల కాలం ఏప్రిలు 19 వరకు పొడిగించిరి.

అలపాటి శివరామకృష్ణయ్యగారి అరెస్టు

తెనాలి, మార్చి 18:—

తెనాలితాలూకా యడ్లపల్లి వాస్తవ్యులు అలపాటి శివరామకృష్ణయ్యగారిని నిషేధకరపత్రము లున్నకారణమున అరెస్టుగావించి గుంటూరునకు తీసికొనిపోయిరి.

పాటిబండ్ల నాగేశ్వరరావుగారి అరెస్టు

తెనాలి, మార్చి 18:—

తెనాలితాలూకా చేబ్రోలువాస్తవ్యులు, గుంటూరు బాంబుకేసులో సంవత్సరమునుండి పరారీలోనున్న పాటిబండ్ల నాగేశ్వరరావుగారిని నిన్నటిరోజున తెనాలిలో దినరాపూరుపద్ద యస్. యస్. బి. సబిన స్పెక్టరు ప్రసాద్‌గారు అరెస్టుచేసి గుంటూరునకు తీసుకువెళ్లిరి.

హైదరాబాద్

సుప్రసిద్ధులును కీర్తిశేషులైన సంగమేశ్వరశాస్త్రిగారి శిష్యులును పిఠాపురవాస్తవ్యులైన శ్రీ సత్యవోలు రాధాసూర్యనారాయణరావు గారు శ్రీ కృష్ణదేవరాయ ఆంధ్రభాషానిలయములో 15 వ తేదీని భట్టుమూర్తికృతమగు వసుచరిత్రను రాగతాళయుక్తముగా వీణపై పాడ నారంభించిరి.

నిడదవోలు

10 వ తేదీ రాత్రి కుంకుడుమిల్లి గ్రామంలో మాలమాదిగలకు చెందిన 66 గృహములు కాలిపోయినవి. ఈ హరిజనులకు ఇంకనూ ఎలవ నీడ దొరకలేదు.

సర్వారావుపేట

శ్రీ ధన్వంతరి ఆయుర్వేద వైద్యమందిరపరిపాలన యీ దినం శ్రీ కన్యకా పరమేశ్వరీ దేవస్థానమువద్ద బ్రహ్మశ్రీ విద్వాన్ భాగవతుల వెంకట సుబ్బారావుగారి ఆధిపత్యమున శ్రీమాన్ లలిత భారతి పండిట్ డాక్టర్ కె. లక్ష్మీ నృసింహాచార్యులు, శ్రీ రామమోహన ఆయుర్వేద కళాశాలా ప్రధానవైద్యాయులుగారిచే "ఆయుర్వేదము" నుపదేశియూ, యింకా యితర ఆయుర్వేదవైద్య ప్రముఖులచే, "ఓషధీ ప్రభావము" గూర్చియూ విపులముగా చర్చించబడినది. ఆయుర్వేదారోగ్య ఓషధీ ప్రభావములను గూర్చి ప్రతి మాసపూర్ణిమా, సమావేశములు జరుగవలయునని తీర్మానించిరి.

గుడివాడ

1934 సం॥ ప్రభుత్వ వుత్తర్వు ననుసరించి కేతములు తర్గింపబడిన కృష్ణాగోర్టు సెకండరీ పాఠశాలాధ్యాయులు స్థానిక బోర్డు హైస్కూలు ప్రాంగణమున సమావేశమై ఇన్క్రిమెంట్లతో పాటు తక్కువధరకు యిప్పించవలసినదిగ బోర్డుగారిని ప్రభుత్వమువారిని కోరుచు తీర్మానము గావించిరి. ఈ సందర్భములో ప్రభుత్వమునకు మెమోరియలును తయారుచేయు నిమిత్తం ఒక వుపసంఘము నియమింపబడెను.

గుడివాడ తాలూకా రైతుసంఘ కార్యనిర్వాహకవర్గం 11 వ తేదీని గుడివాడలో సమావేశమై తాలూకా రైతుమహాసభను ఈ 26వ తేదీని ఏజంత్రాలో జరుపుటకు తీర్మానించారు.

బారువ

బారువలో కొత్తగా నిర్మింపబడిన హరిజనవాడ ఇండ్లకు సోంపేటతాలూకా పిర్యాటీ తహసీల్దారు అను శ్రీ వి. సత్యనారాయణగారు 11 వ తేదీని శంకుస్థాపన చేసిరి. సదరుసందర్భమున బర్మా కాంది వర్గగణసంఘ కార్యదర్శి శ్రీ యల్. మునస్. పాల్గొనగా వినతిపత్రమును సమర్పించిరి. క్రొత్తపేట స్థలమును స్థానిక పంచాయతీబోర్డువారు కొనిరి. ప్రభుత్వమువారు ఇండియా గవర్నమెంటువారి దూరపు గ్రామాలలోనుంచి సామ్మును వచ్చించి ఇండ్లు వేసిరి. భూములు కట్టించిరి. ఆ స్థలమును యిప్పుడు యిండ్లును కట్టించుటకు వదతి లేని హరిజన బర్మా కాంగసీకులకు జిల్లా కలెక్టరువారు కొంత సొమ్ము గ్రాంటుగా నిచ్చిరి. ఈ హరిజనవాడకు ప్రస్తుతం మద్రాసు గవర్నమెంటు అధీనవృద్ధాశ్రమ అంచారు సెక్రటరీగా యున్న జె. డి. పి. క్రాలీగారి పేరును పెట్టియున్నారు.

యుక్రేన్‌లో రష్యను విజయాలు

సోవియటుసేనలు బగ్‌నది చేరినవి

మాస్కో, మార్చి 18 —

రష్యన్లు విన్నిట్సాకువైరుతిన బగ్‌నదిని, చేరారని ఇవాళరాత్రి సోవియట్ ప్రకటన తెలుపుతోంది. డినిస్టర్‌నదిని గూడచేరారు.

మూడవ యుక్రేన్ రంగంలో ఆరవ జర్మనుసేన నామరూపాలు లేకుండా తుడిచిపెట్టబడిందని ప్రత్యేక ప్రకటన తెలుపుతోంది. పదిరోజుల్లో 36 జర్మన్లు ఈ రంగంలో నిహతులయ్యారు. 13,000 మంది ఖైదీలుగ పట్టువడ్డారు.

పొనోమ్‌నాయానోవా యుక్రెయిన్‌కా, జెమెరింకాలను రష్యన్లు పట్టుకున్నారు. నొవొయువు యిన్‌కాకుపోనోమ్‌నాయా వైరృతిదిశను పదిమైళ్లదూరంలోవుంది జెమరింకా.

రష్యాయుద్ధంలో ఇది 1000 రోజు. కూర్లండియన్ కొండలలోనూ, పడిమాన్ స్టిన్ సేనలు సర్వనాశనమయినాయి. డినిస్టరునది కుడివైపున వైనను జర్మనులు నిలవబోవుదురా అనే శంక కలుగుతోంది. డినిస్టర్ కు 80 మైళ్ల దూరానవున్న జాసీకి మాన్‌స్టిన్ తన శిబిరాన్ని మార్చుకొన్నాడట. అతని సేనలు విపరీతనష్టాలకు గురియైయున్నాయి

జర్మను కథనం

జర్మను ప్రకటన — యుక్రేనియన్ బగ్ ప్రాంతాన జర్మను సేనలను భగ్నపరచుటానికి రష్యన్లు తిరిగి ప్రయత్నించారు. బగ్‌నది పశ్చిమ దిశను శత్రు సేనలు మరికొన్ని ప్రాంతాలను ఆక్రమించినవి. తూర్పు ఉత్తర రంగాల్లో తిరిగి సంరంభం చెలరేగుతోంది.

కలకత్తా, మార్చి 18:

బెంగాలులో డినాజ్‌పూరు జైలులందు నీలారాయి, మరి యిరువురు రాజకీయ నిర్బంధితులు 1943 మార్చిలో ఒకవారం నిరశనవ్రతం చేసిరనియు, వారుకోరిన ప్రత్యేక గదులు, వైద్యసహాయం మున్నగునవి యివ్వగ మానిరనియు ప్రధానమంత్రి శాసనసభలో తెలిపిరి.

రైలు ప్రమాదంలో 50 చావులు

లండన్, మార్చి 18: బోర్డా— పారిసు ఎక్స్‌ప్రెసు రైలుపట్టాలు తప్పి పడిపోయిన ప్రమాదంలో 50 మంది చనిపోయిరి.

"బ్రతికుండగానే సానుభూతి తీర్మానం!"

కాశి, మార్చి 18:—

ఎవరో చెప్పారట సంయుక్తరాష్ట్రముల మహాకారభూమి రిజిస్ట్రారుగారి సతీమణి మరణించినదని వెంటనే స్థానికసహకార సంస్థలు అన్నీ మూసివేయబడినాయి. ఈ సంస్థల సభ్యులంతా చేరి ఒక సానుభూతి తీర్మానంకూడా చేసినారు. తరువాత ఈ సంస్థలకు చెందినవాళ్లు ఎవరో లఖ్నోవెళ్లి తే ఆమె ఖుల్లాసాగా ఆరోగ్యంగావుందని తెలిసింది. ఆపైన సానుభూతి తీర్మానాన్ని ఉపసంహరించుకున్నారు. (అ. ప్రె)

ఆకస్మిక మరణం

మదరాసు, మార్చి 19:

శ్రీ వెంకటేశ నారాయణస్వామిగారు, బొంబాయికంపెనీలో సమస్తా సుమారు 15 సం॥ లుండును. నేడదియం 9-30 గం. సంబళంస్టేషనులో రైలు దిగి ప్లాటుఫారము మీదనే మొగం తిరుగుచున్నదని చెప్పి పడిపోయిరి. చెంతనున్నవారు నీళ్లు జల్లి తెలివివచ్చునే మోనని చేయవలసిన చికిత్స చేసినను, లాభంలేకుండెను. క్షణంలో సునాయాసంగా చనిపోయిరి.

కె. నా. వాసుగారు 15 దామోదర రెడ్డివీధి, శ్యాగరాయనగరంలో నివాసమున్నారు. భార్య, యిరువురు అమ్మాయిలు, ఒక కుమారుడు, మరి యిరువురు పిల్లలు అతనిపై ఆధారపడియున్నారు.

కువరాసులో క్రొత్తగా ఏర్పడిన తమిళ రాజ్య పార్టీ కార్యవర్గంవారు కువరాసు కార్పొరేషనువారు సర్. విజయరాగారికి సన్మానపత్రము యిచ్చుటను నిరసించుచు తీర్మానించిరి. సర్. విజయరాగారు మదరాసును ఆంధ్రరాష్ట్రంలో చేర్చ కోరుటయే ఏమ నిరసనకు కారణంగా తెలిపిరి.

శ్రీ॥ శే॥ న్యాయపతి సీతారామారావుగారు

శ్రీ కాకుళ సుప్రసిద్ధ న్యాయవాదియు స్థానిక పురమందిరమునకును, కోఆపరేటివ్ బ్యాంకుకును కార్యదర్శిగ పనిచేసిన న్యాయపతి సీతారామారావుపంతులు అకాలమరణము నొందిరి. వీరి తండ్రి రావుబహదూర్ న్యాయపతి బలరామదాసుపంతులు (రిటైర్డు సబ్‌జడ్జి) గారు.

సీతారామారావుగారి అకాలమరణమునకు సానుభూతిగా 14 తేదీ టవున్‌హాలు క్లబ్బు మూసివేసిరి. 15 తేదీన టవున్ హాల్ సభ్యులు బ్రిటిషు పంకటరమణయ్య పంతులుగారి అధ్యక్షతను టవున్‌హాలునందు సమావేశమై సీతారామారావుగారి ఆత్మకు శాంతిచేకూరుగాకయని తీర్మానము గావించిరి.

తమరు పరాకు చిత్తగిస్తున్నారు!



..."సిజర్స్" సిగరెట్లు త్రాగకపోవడంవల్ల. సిగరెట్లు కాల్చటంలో విచక్షణగలవారందరికి అవి సంవత్సరాల నుండి అత్యంతప్రియంగా వున్నవి—"సిజర్సు" కాల్చకుండా వుండలేనంత మంచి సిగరెట్లని వారికి తెలుసును.

10 సిగరెట్లు 3½ అణాలు.

ధూమపానంగానీ, రాష్ట్రీయంగానీ, పన్ను అనులులో వుంటే, సదరు పన్నుగూడ దీనికి చేర్చబడును.

WILLS'S SCISSORS CIGARETTES

C/1429

వేజీలు 1168 **వస్తుగుణప్రకాశిక** వెల 5-0-0

ఆయుర్వేదధామణి, పిఠాపురి వాసుదేవశాస్త్రి రచితము. సంస్కృత, ఆంధ్ర, ఆంగ్లములలో మూలికలపేర్లను తెలుగువచనమున వాటి ఉత్పత్తిస్వరూపములు, రసవీర్యవిపాకములు, గుణగణములు, గొప్పదైనఔషధయోగములు, నవీనవైద్యకమతము ననుసరించి గుణములు అభివర్ణింపబడినవి. రు 5-0-0 మనియార్డరు పంపి దగ్గర రైలుస్టేషను పేరు తెలుపునెడల చార్జీలు మేమే భరించి పుస్తకము పంపుదుము. సరస్వతి పవర్ ప్రెస్, రాజమండ్రి అని వ్రాసిది.

బియ్యం, పిండి మిల్లు యజమానులకు!
యెమెరీ వాడుకదారులందరికి
"అలిరాక్సు" సింతెటిక్ యెమెరీ
"అలిరాక్సు" నరియైన యెమెరీ

తయారుచేయువారు—E. K. Dickins, Slevaroy Bauxite Mines, Yercaud P.O.

ఇది మొదటి తరగతి యిండియన్ ప్రొడక్టు. బియ్యములనుండి దినుసులు తీయబడుచున్న ఉత్తమతరగతి యెమెరీకంటె శ్రేష్ఠమయినదిగా కాకున్నను, దానితో సమానమయినదిగ పరిగణింపబడినది. ఇతర మీ యిమిటేషన్ యెమెరీకన్నను మిక్కిలి మేలైనది.

"అలిరాక్సు" ఇండియాగవర్నమెంటు సప్లయి డిపార్టుమెంటువారిచే ఆమోదింపబడినది. సదరు డిపార్టుమెంటుకును, ఇండియన్ రైల్వేలకును పై మానికాభాగంలేని సప్లయి చేయబడుచున్నది ఇతర వివరములకు:

M/s. GORDON, WOODROFFE & CO., (MADRAS) Ltd.
P. B. No. 42, MADRAS.

శ్రీశైలక్షేత్రం

వసంత నవరాత్ర మహోత్సవములు

తారణం చైత్ర శుద్ధ పాడ్యమి (25-3-44) మొదలు చైత్ర శుద్ధ దశమీ పర్యంతము (3-4-44) వరకు

శ్రీశైలక్షేత్రమందు

దేశా అరిష్ట నివారణార్థమును ప్రజాశాంతికొరకై నాగప్రతిష్ఠ, రుద్రయాగము, చండీహోమము మహాపూజలు జరుపబడును.

యాత్రికులకు శ్రీశైలక్షేత్రమందు తగు వసతులు యేర్పాటుచేయబడును.

కోనలకుంట్ల, 10-3-44. | పాణ్యం రామయ్య, శ్రీశైల పరిపాలన సంఘాధ్యక్షుడు.



HONEY
Naturestomic
FOR YOUNG & OLD
PLANTERS COFFEE PROPAGANDA
GUNTUR, BRANCHES ALL OVER ANDHRA

స్వాస్తిక్ ఆయిల్ మిల్సు, లి: (Reduced) జాడాల, తొంబాయి 15. సేల్సుడిపో: 21. బేరక్ట్రీట్, ఎ.టి. మద్రాసు.

"బైసురేటెడ్" మెగ్నీషియా

BISMAG
REGD TRADE MARK

(సంక్షిప్తంగా "బిస్మాగ్")
ఇప్పటికీ 'బిస్మాగ్' కార్టన్‌కు బదులు యుద్ధసమయపు ప్యాకింగులో అమ్మబడును. ప్రతి సీసామీద 'బిస్మాగ్' సీలు చూచుకొనుడు.

భోజనవేళకు

కడుపులో బాధలు పోగొట్టుకోవచ్చును. "బైసురేటెడ్" మగ్నీషియా "Bisurated" Magnesia అలవర్చుకుని ఆరోగ్యాన్ని చక్కపర్చుకొనండి. భోజనవేళకు ఒక చెమిచాడు, కొద్దిగా నీళ్లలో వేసుకుని పుచ్చుకోండి లేక 4, 5 బిళ్లలు వేసుకొనండి. అప్పటికే కూడుకొనియున్న అధిక ఆమ్లాన్ని సమపరచి కడుపులోని మంట తగ్గించును. వేడి ప్రారంభించుము.

No. 6

బిస్మాగ్ లిమిటెడ్,
బ్రేడన్ రోడ్డు, లండన్, ఎన్. 16.

వెంటనే మీ రుసుఖముగా నుండుడు



Chargola Valley
Tea Estates Ltd.
GARDEN-RATABARI-SYLHET.

వాటాల అమ్మకము

వాటా 1-కి రు 10/-ల వంతున 30,000 సాధారణ వాటాలుగా విభజింపబడిన మొత్తం వెలరు 3 లక్షలు 31-3-1944 తేదీనాడు ముగింపబడును.

ఈ కంపెనీకి, ప్లాంటేషను, ఎగుమతితోటా, మేనేజరు బంగాలా, ఆఫీసు, కూలీల గుడిసెలు, ఎగుమతి సౌకర్యములు, సమీపములో స్టేషన్, రైల్వేస్టేషనుల వసతులు కలవు. దీనికి రోడు కంపెనివారికి పెద్ద నారింజతోట, అవని సరసులు కలవు.

1944 సం॥నకు అంచనా వేయబడిన 'టీ'	56,000	పౌండ్లు
1945 డిటో	80,000	,,
ఎగుమతి కోటా లైసెన్సు ...	400	మీలు

టోకుమార్కెటులో ఇదివరకే టీ అమ్మబడుచున్నది

పూర్తి వివరములకు:
హెడ్ ఆఫీసు: 31, అపర్‌లోష్ స్ట్రీట్, కలకత్తా.
లేదా డార్జిలింగ్ బ్యాంక్ లిమిటెడ్, జేమ్ బ్రాంచివారైనను.

బి. ముఖర్జీ, మేనేజింగ్ ఏజంటు.

వాటా దరఖాస్తు

మేనేజింగు ఏజంటుగారికి,
చార్గోలా వాలే టీ యస్టేట్సు లిమిటెడ్.,
31, అపర్‌లోష్ స్ట్రీట్, కలకత్తా.

అయ్యా, మైనలిచిన టీ యస్టేటులో ఒక్కొక్కటి రు 10/- విలువగల ——— వాటాలకు వాటా 1-కి రు 2/-ల వంతున, పరవాత్ 1-కి రు 1/- ప్రవేశపెట్టుముతో ——— అయినతో పంపుచున, పరవు పంపు వాటాలు గాని, లేదా, రైరెక్టర్లు నాకు అలాటుచేయు అంతకంటె తక్కువ వాటాలు గాని యివవలెనని, అంగీకరిస్తున్నాను. ఆఫీసు ఫీజులు నిలవ నిలవ లోబడియున్నవి, కంపెనీ తాలూకు యిటర ప్రైజులు, నిబంధనలకు లోబడియున్నవి, నాకు అలాటు చేయగలందులకు పోటుపడుచున్నాడ.

సంతకము ———
దరఖాస్తుదారుని పూర్తిపేరు ———
తండ్రి, లేక భర్త పేరు గార్డియన్ పేరు ———
వృత్తి ——— వయస్సు ———
అడ్రసు ———

CV MP 1

స్వామినాథన్ కేసు

రామచంద్రపురం తహశీలుదారు సాక్ష్యం

19 రాజమండ్రి, మార్చి 19:—

శ్రీ టి. యస్. స్వామినాథన్, ఐ. సి. యస్., గారి మీదను, రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటు కోర్టులో వకీలు పెంచిదారుగా పనిచేసిన శ్రీ అచ్యుతరామయ్య గారిమీదను తేబడిన కేసులో స్పెషల్ మేజస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజమయ్యగారు నేడు నల్గురు సాక్షులను విచారించిరి.

ప్రాసిక్యూషన్ పక్షాన 75 శ్రీ అమరావతి హుస్సేనుగారును, ప్రాసిక్యూషన్ సాక్షి 76 శ్రీ యల్. లచ్చయ్యగారు తమకు విధింపబడిన జరిమానాలను రెండవ ముద్దాయికి యిచ్చినట్లు చెప్పిరి.

76 వ సాక్షికి సంబంధించిన కేసు రికార్డును వకసారి చూచుటకు యిప్పించవలసినదని స్వామినాథన్ గారి వకీలు రావుబహద్దరు అవసరాల రామారావుగారు అడుగగా ప్రాసిక్యూషన్‌వారికి యీరికార్డు యివ్వలేదని స్పెషల్ పక్కీలు ఇనస్పెక్టరుగారు తెల్పిరి.

ప్రాసిక్యూషన్ పక్షమున 77 వ సాక్షిగా తాడేపల్లిగూడెం వాస్తవ్యులగు విపల్లయ్యగారిని విచారించిరి. రాజమండ్రి వాస్తవ్యుడగు లవుడు అప్పలస్వామి 1940 లో తమయింటిలో దొంగతనముగా ప్రవేశించి యిత్తడిసామానులు ఎత్తుకొనిపోయెననియు, ముద్దాయికి శిక్షపడినపిమ్మట రెండవ ముద్దాయిఅచ్యుతరామయ్యగారు తమ ఆస్తిని తమకు యిచ్చివేసిరనియు, ఆనాడు లవుడు అప్పలస్వామి కోర్టుకు హాజరుకాలేదనియు, లవుడు అప్పలస్వామి ఆస్తి రిజిష్టరులో వేలిముద్ర వేయలేదనియు సాక్షి చెప్పెను.

రామచంద్రపురం తహశీలుదారు సాక్ష్యం

తరువాత ప్రాసిక్యూషన్ పక్షమున 78 వ సాక్షిగా రామచంద్రపురం తహశీలుదారు శ్రీ యస్. ధనరాజుగారిని పరీక్షించిరి. తాము 1941 జూన్ నుండి, 1942 వరకు రాజమండ్రిలో సబుమేజస్ట్రేటుగా నుంటిమనియు, అప్పుడు టి. యస్. స్వామినాథన్‌గారు జాయింటు మేజస్ట్రేటు అయ, అచ్యుత రామయ్యగారు మేజస్ట్రేటు క్లార్కు అనియు, ధనశేఖరము పోలీసు సబుఇనస్పెక్టరు శ్రీ జి. నరసింహారావుగారు 1941 నవంబరు 13 వ తేదీని 51 వ ఘాతుతో ఎనిమిదివందల రూపాయలనోట్లు పంపినరనియు, ఆ సొమ్ము ముట్టినట్లు రసీదు యిచ్చితిమనియు, 1941 నవంబరు 23 వ తేదీని ధనశేఖరము సబుఇనస్పెక్టరుగారి 800 రూపాయలను, అందుకు సంబంధించిన రికార్డును రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటు వారి కోర్టుకు పంపమని శెరిస్తాదారుని పంపినరనియు, 1941 డిసెంబరు 7 వ తేదీని రెండవ ముద్దాయి అచ్యుత రామయ్యగారు తమ గుమాస్తా తెచ్చిన కోర్టుహోలులో 800 రూపాయలను యిచ్చినరనియు, ఆస్తుల రిజిష్టరులో యీ సొమ్ము ముట్టినట్టు అచ్యుత రామయ్యగారి సంతకము చేసిరనియు సాక్షి చెప్పెను తాము రాజమండ్రి సబుకలెక్టరు ఆఫీసు హెడ్డు గుమాస్తాగానున్న కాలములో 74 వ సాక్షి అతని ఆస్తులను రెండవ ముద్దాయి యిచ్చివేసెననియు, ఆస్తుల రిజిష్టరులో యీ విషయమున తాము సంతకము చేసితిమనియు, సబ్బారిపీరన్నగారి ఆస్తి తమ ఎదుట యివ్వలేదనియు సాక్షి చెప్పెను.

51 వ ఘాతముతో పోలీసువారు పంపిన ఆస్తులవిషయమై వారిచ్చిన ఎచ్చుచీటి తమ యెదుట తమ గుమాస్తా పోలీసువారి తెచ్చిన ఆస్తులను పరిశీలించి ఆస్తుల రిజిష్టరులో వ్రాయుననియు, తాము ఏమి ఆస్తులను ముట్టుకొనమనియు, 51 వ ఘాతమున ఆస్తులరిజిష్టరు నుపరిచూచుకొని 51 వ ఘాతము మీదనే, ఆస్తుల రిజిష్టరులోను సంతకము చేయుడు మనియు సాక్షి చెప్పెను. హెడ్డు గుమాస్తాగారు తమ ఎదుట ఆస్తులను ఇనప్పెట్టెలో పెట్టుననియు, ఇనప్పెట్టె తాళము చెవి తమవద్ద నుండుననియు సాక్షి చెప్పెను.

క్రాసుపరీక్ష

స్వామినాథనుగారి పక్షమున శ్రీ అవసరాల రామారావుగారు క్రాసుపరీక్షచేయగా రెండవ ముద్దాయికి తాము 800 రూపాయల నోట్లను యిచ్చుటలో అద్భుతమేమియు లేదనియు, సబు మేజస్ట్రేటు కోర్టునుండి తమన్సబ్జడ్జి కోర్టుకు కాని, అసిస్టెంటు సెషన్సుజడ్జి కోర్టుకు కాని, జాయింటు మేజస్ట్రేటుకోర్టుకు కాని, సబుడివిజనలు మేజస్ట్రేటుకోర్టుకు కాని పంపు ఆస్తులకు అయా కోర్టుల హెడ్డు గుమాస్తాలుకాని, లేదంటి గుమాస్తాలుకాని రసీదు లిచ్చు ఆచారము నేటివరకు ఉన్నదనియు, భద్రాచలం జాయింటు మేజస్ట్రేటు గారివద్దన, పెద్దాపురం సబుడివిజనలు మేజస్ట్రేటుగారివద్దన, యీ ఆచారమును గురించి తమ మాన్యులలో 21-8-43 తేదీని, 10-6-43 తేదీని తెల్పితిమనియు సాక్షి చెప్పెను సంవత్సరమున నొకపర్యాయము రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగారు రాజమండ్రి సబు మేజస్ట్రేటు కోర్టులో యిన స్పెక్షను చేయుదురనియు, తమ కాలములో ఒకసారి ఇనస్పెక్షను జరిగెననియు, అప్పుడు రెండున్న ముద్దాయి అచ్యుత రామయ్యగారు మేజస్ట్రేటియల్ గుమాస్తా యనియు, ఇనస్పెక్షన్ నోట్సును మేజస్ట్రేటియల్ గుమాస్తా తయారు చేయునని యును, జాయింటు మేజస్ట్రేటు ఆ నోట్సుమీద సంతకము చేయుననియు సాక్షి చెప్పెను. విశాఖపట్టణము జిల్లాలో కొంతకాలం జాయింటు మేజస్ట్రేటులు తమకోర్టు ఆస్తుల రిజిష్టరును తెచ్చుకొనుచు మేజస్ట్రేటుల కోర్టుల ఆస్తుల రిజిష్టరులతో సరిచూచుకొందురనియు, యీ ఆచారము తూర్పు గోదావరిజిల్లాలో లేదనియు సాక్షి చెప్పెను.

రెండవముద్దాయి అచ్యుత రామయ్యగారు క్రాసుపరీక్ష చేయగా 800 రూపాయలు అశాస్త్రీయముగా యిచ్చినందులకు డిపార్టుమెంటులు యెంక్వయిరీజరిగెననియు, ధనశేఖరము పోలీసు సబు ఇనస్పెక్టరుగారు యీ 800 రూపాయలను రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుకోర్టుకు పంపమని వ్రాసిన రిక్విజిషను దొరికిన తరువాత యీ విషయమై తమ కేమియు అధికారులు తెలిసి వ్రాయలేదనియు సాక్షి చెప్పెను. స్టూ అర్టు యెంక్వయరీ సందర్భమున జిల్లాకలక్టరు భాస్కరరావు నాయుడుగారు, సబుకలక్టరు స్వామినాథన్ గారు అడ్డురువేయగా వొంగితూనికలకేసు రిజిష్టరులను స్టూ అర్టుకొరకుగాను పంపితిమని సాక్షి చెప్పెను. 800 రూపాయలు జాయింటు మేజస్ట్రేటుకోర్టు మేజిస్ట్రీరియల్ గుమాస్తా యిచ్చుట శాస్త్రసమ్మతమని వాదించుట తమకు లాభకరము కాదని రెండవ ముద్దాయి ప్రశ్నింపగా తమకు లాభకరమే యనియు, లాభకరమే కాకుండా తాము సందర్భమున చెప్పిన విషయము లన్నియు నిజమనియు సాక్షి చెప్పెను. విశాఖపట్టణము జిల్లాలో కాని, తూర్పు గోదావరిజిల్లాలో కాని గుమాస్తాలు జరిమానాలు పుచ్చుకొనుట తమకు తెలియదనిరి.

ఈ సాక్షి క్రాసుపరీక్ష జరుగుచుండగా విచారణ నేటికి ముగిసెను.

17 వ తేదీ విచారణ వివరాలు

మార్చి 17వ తేదీని తిరిగి కోర్టు సమావేశమైనప్పుడు రెండవ ముద్దాయి అచ్యుత రామయ్యగారు, 78 వ సాక్షి శ్రీ యస్ ధనరాజుగారిని ఒక అరగంట క్రాసుపరీక్ష చేసిరి. రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటు శ్రీ యం. టి. రాజు ఐ. సి. యస్. గారు యీ మధ్య రామచంద్రపురం విచ్చేసినప్పుడు యీ కేసు విషయమును గురించియు, రెండవ ముద్దాయికి వ్యతిరేకముగా యివ్వవలసిన సాక్ష్యమును గురించియు మీతో ముచ్చటించిరా యని రెండవ ముద్దాయి ప్రశ్నింపగా అట్టి సంభాషణ ఏమియు జరగలేదని సాక్షి చెప్పెను.

పబ్లికు ప్రాసిక్యూటరు శ్రీ రెబ్బాప్రగడ సుబ్బారావుగారి ప్రశ్నకు ఆక్షేపించిరి.

శ్రీ స్వామినేమనులో స్పెషల్ డ్యూటి సర్కిలు ఇనస్పెక్టరు శ్రీ జగ్గారావుగారు తమ్ము 5-11-43 తేదీని విచారించలేదని సాక్షి చెప్పెను.

17 వ తేది విచారణ

రాజమహేంద్రవరం, మార్చి 17:—

శ్రీ టి. యస్. స్వామినాథన్ ఐ. సి. యస్. కె. అచ్యుత రామయ్యగార్ల మీద నేబడిన కేసులో స్పెషల్ మేజస్ట్రేటు రావుబహద్దరు టి. యస్. రాజమయ్యగారు నేడు విదుగురు సాక్షులను విచారించిరి.

నల్లూరు జట్కా బండ్లవారిని 79, 80, 81, 82 ప్రాసిక్యూషన్ సాక్షులుగా విచారించిరి. స్టూఅర్టు ఇంక్వయిరీ సందర్భమున రెండవ ముద్దాయి తమ బండ్లపై సాక్షులను నవిశేశ్వరము తీసికొని వల్లిరనియు, సాక్షులకు భోజనము, ఫలహారము, బండ్ల ఖర్చులను రెండవ ముద్దాయి పెట్టుకొనెననియు యీ నల్లూరు తెల్పిరి.

81 వ ప్రాసిక్యూషన్ సాక్షి శ్రీ సుబ్బారాయుడుగారిని రెండవ ముద్దాయి క్రాసుపరీక్షచేయగా తాము తమ అన్నగారు శ్రీ సన్యాసిబండిలో (69 వ ప్రాసిక్యూషన్ సాక్షి) రెండవముద్దాయి అచ్యుతరామయ్యగారితో కలిసి ఇన్నిసుపేట, తుమ్మలాకు, దానవాయిపేట వెళ్ళుచివారమనియు, ఈవార్డులలోనున్న సాక్షులతో మాట్లాడుటకు అచ్యుతరామయ్యగారు వెళ్లినప్పుడు తామువారికి మద్దత్తుగా నుండెడివారమనియు, తమ బండిలో చిట్టి, నూకాలు, అప్పలనరసమ్మ అను ఆడసాక్షులను ధనశేశ్వరము తీసికొని వెడితిననియు సాక్షి చెప్పెను.

ధనశేశ్వరము కాపరస్థులను శ్రీ పి. సుబ్బారావుగారిని 83 వ ప్రాసిక్యూషను సాక్షిగా విచారించిరి. వార్డు సంవత్సరముల క్రిందట లైసెన్సులేకుండా సిగరులైటర్సు తయారుచేసినందులకు రాజమండ్రి సబుమేజస్ట్రేటుగారు తమకు 2 మాసముల శిక్షను విధించిరనియు, అపీలులో రాజమండ్రి జాయింటు మేజస్ట్రేటుగారు శిక్షను 200 రూపాయల జరిమానా క్రింద మార్చిరనియు, జరిమానా వెల్లించుటకు జాయింటు మేజస్ట్రేటుగారు 15 రోజులు వాయిదా యిచ్చిరనియు రెండు దఫాలుగా 28-10-40 వ తేదిని, 30-1-40 తేదిని జరిమానాను రెండవ ముద్దాయికి వెల్లించి రసీదుతీసికొంటినని యు, తిరిగి గత సంవత్సరము యీ సొమ్ము నిమిత్తము వారంటు వచ్చెననియు సాక్షి చెప్పెను.

శ్రీ స్వామినాథన్ గారి వకీలు శ్రీ అవసరాల రామారావుగారు క్రాసుపరీక్షచేయగా రెండవ ముద్దాయి తమ వేలు ముద్రలను రెండుసార్లు తీసికొనెననియు, రెండవ ముద్దాయియే జరిమానాను వెల్లించుటకు తగిన గడువు యిచ్చిరనియు, రెండవ ముద్దాయికే తాము జరిమానాను రెండు దఫాలుగా వెల్లించితిమనియు సాక్షి చెప్పెను. ఇంకను క్రాసు పరీక్షచేయగా తాము జరిమానా వెల్లించిన రెండు పర్యాయములకూడ కలక్టరుగారు కోర్టుకు రాలేదని రెండవ ముద్దాయి తమతో చెప్పినట్లు సాక్షి చెప్పెను.

ఇంతటితో నేటికి విచారణ ముగిసెను.

(స్వ. వి)

మదరాసు రేడియో

20-3-1944 సోమవారం

(వి. యు. యం. 211 మీ.) ఉ॥ 8.30; మ॥ 1.0 యస్. డి. విశ్వనాథన్ (వీణ) మ॥ 1.40, 3.0 రికార్డులు. 2.10. సా॥ 4.30 కే అనినాయుడు, మ॥ 2.30 పి. పేరిగిరి 5.30 జి. చెన్నమ్మ 6.40 జంట్రసమ్మేళనము 7.0 యస్ రామస్వామి 8.0 పంచదారాయుడు (తెలుగునాటకం) 8.50 జి. చెన్నమ్మ 10.0 చిట్టెడి సంప్రదాయాన్వయించిన రికార్డులు.

మదరాసు 2. ఉ॥ 7.40; మ॥ 2.5 తెలుగులో వార్తలు. 7.0 భారతీయ ద్రవ్యసంపదలొక్కటి చెంబుపేయబడగూర్చి తెలుగుప్రసంగం 7.10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

21-3-1944 మంగళవారం

(వి. యు. యం. 211 మీ) ఉ॥ 8.30 మ॥ 2.30 సరోజిని సుందరి. మ॥ 1.40, 3.0 రికార్డులు. 2.10, సా॥ 4.30 సీతారామరావు 5.30 జి. యస్. విజయరావు. 6.40 జంట్ర సమ్మేళనం. 7.10 మన్నాన్ 8.0 ద్వారం నరసింగరావు (ఫిడేలు) రా॥ 10.0 జి. యస్. విజయరావు.

మదరాసు 2. ఉ॥ 7.40, మ॥ 2.5; తెలుగులో వార్తలు. రా॥ 7.10 గ్రామీయులకై తెలుగులో ప్రసారం.

న్యూయార్కు వ్రత్తి మార్కెటు

న్యూయార్కు, మార్చి 18:—

న్యూయార్కు వ్రత్తి: మార్చి	—	—
మే	20.74/20.74:	జూలై 20.13/20.15:
అక్టోబరు	19.58/19.58:	డిసెంబరు 19.37-19.37
జనవరి	19.30/19.30	మిడ్లింగ్ హోబరు 21.68
మేనెల (కనిష్టధర)		20-75
(కనిష్టధర)		20-71

మేనెల జాయిదా ధరలు

నేటి ప్రారంభం పెం		20 72
విన్న	..	20 78
నేటి ముగింపు పెం		20.74
విన్న	..	20 72

వివాహములు

శ్రీ పి. సుబ్రహ్మణ్యశెట్టిగారు, మదరాసు కార్పొరేషను మాజీ డిప్టీ మేయరు తమ కుమార్తె ఇంద్రాణిని కోయంబత్తూరులో బంగారువర్తకులగు పి. ఎ. రాజాశెట్టియారు సోదరుని కుమారుడు ఆర్. విశ్వనాథంకి యిచ్చి మదరాసులో వేపేరియందు కడు వైభవంగా వివాహం జరిపిరి.

శ్రీ యనమండ రామస్వామయ్యగారి కుమార్తె కమలాదేవికిని, కీ॥ శే॥ యెల్లేశెట్టి జానకిరామయ్యగారి కుమారుడు జె. వి. సుబ్రహ్మణ్యంగారికిని యీ నెల 8 వ తేదీన జార్జిటవును కన్యకాపరమేశ్వరి సత్రమునందు వివాహం వైభవోపేతంగా జరిగెను.

కడపజిల్లా సెంట్రల్ బ్యాంకు అధ్యక్షులుగారి అన్నకుమారుడు పి. వి. లక్ష్మీరెడ్డికిని, సిద్దారెడ్డిగారికుమార్తె సరస్వతీదేవికినీ అనంతరాజుపేటలో వివాహం జరిగింది

శ్రీ బి. సుబ్రహ్మణ్య అయ్యరుగారి కుమార్తె చి॥ సౌ॥ రత్నావతిని, ఎర్రూరు హైస్కూలు తెలుగుపండితులు శ్రీ గొల్లపూడి శ్రీరామశాస్త్రిగారి కుమారుడు గవర్నమెంటు రేడియో సూపర్వైజరు అగు చి॥ వంకటేశ్వరశర్మకు ఇచ్చి రాయచెట్లూరులో వైభవముగా కల్యాణము జరుపబడెను.

కడప

మలేరియావ్యాధి ఇంకను పూర్తిగా తగ్గలేదు.

ఇచట ప్రజలు కట్టెలకు చాలా ఇబ్బంది పడుచున్నారు. ధరలు విపరీతంగా పెరిగిపోయినవి ఎండలు ముదురుటచే ప్రజలకు త్రాగునీరుకూడా సమృద్ధిగా దొరకనంలేదు

రాజోలు

తూర్పు గోదావరిజిల్లా కలెక్టరు రావు సాహెబు యస్. రాఘవేంద్రరావుగారు ఇక్కడి కో-ఆపరేటివ్ స్టోర్సును తనిఖీచేసి స్టోర్సు నిర్వహణం చాలా బాగుందని ప్రశంసించిరి. స్టోర్సువారపున కలెక్టరుగారికి స్వాగతపత్రము సమర్పింపబడినది.

నూజివీడు

ఈ తాలూకా వ్యాయామపోటీలలో ఈవూరిజట్టు గెలుపొంది ఒక రజతపాత్రను బహుమతినిపొందిరి. 12 వ తేదీ గూడూరులో జరిగిన వ్యాయామపోటీలలో ఈజట్టుకే ఎక్కువమార్కులు వచ్చినవి. వెంకటగిరిరాజా హైస్కూలు వీరు సంపాదించిరి జిల్లాకలెక్టరు జె. పి. యల్. పెనాయిగారు 12 వ తేదీన గూడూరులో బహుమతులపంచిరి.

రెండవ ముద్దాయి తమ వేలు ముద్రలను రెండుసార్లు తీసికొనెననియు, రెండవ ముద్దాయియే జరిమానాను వెల్లించుటకు తగిన గడువు యిచ్చిరనియు, రెండవ ముద్దాయికే తాము జరిమానాను రెండు దఫాలుగా వెల్లించితిమనియు సాక్షి చెప్పెను. ఇంకను క్రాసు పరీక్షచేయగా తాము జరిమానా వెల్లించిన రెండు పర్యాయములకూడ కలక్టరుగారు కోర్టుకు రాలేదని రెండవ ముద్దాయి తమతో చెప్పినట్లు సాక్షి చెప్పెను.

ఇంతటితో నేటికి విచారణ ముగిసెను.

(స్వ. వి)

చెవుడు

"చెవుడు పోగొట్టునది" చెవుడుగాని, చెవికిసంబంధించిన మరి యేజబ్బయినగాని పోగొట్టనట్టి ఒక గొప్ప అద్భుతమైన క్రొత్తమందు. ఎంతకాలమునుండి ఉన్న చెవుడైనను, నిస్సంశయముగా పోవును చెవిటివాడు స్వస్థముగావిందుడు చెవుడు కొంచెమైనను, ఎక్కువగా నున్నను, పూర్తి చెవుడైనను, తీరనిచెవుడైనను, జ్వరముతలనగాని, నరములబలహీనతవలనగాని గొంతునసవలనగాని, ముక్కుమరియే ఇతర అవయవములవల్లగాని కలిగిన చెవుడైనను అనుమానములేకుండ మానును దీనికారుటకూడ అగును. మరియు వినికిడిశక్తి శాశ్వతముగ నుండును ఈ ఔషధముచే వేనకువేలు చెవిటివారు బాగుగా విన గల్గుచున్నారు దర రు 10 పోస్టేజి వేరు

ఏజంట్లు.—అప్పా అండు కంపెనీ, 286, వైనాబజారురోడ్డు. మద్రాసు.

కావలెను

ఇండియాలో అతి ప్రముఖమైన (1871 లో స్థాపితము) కొప్పు మ్యూచువల్ లైఫ్ ఆఫీసు తిరపున మద్రాసు ప్రెసిడెన్సీ అంతటను, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములలోను, ధారాళమైన వరతులపై ఏజంట్లు కావలెను.

వివరములకు

ఎస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
చీఫ్ ఏజంట్లు,
బాంబే మ్యూచువల్ లైఫ్ ఆష్యూరెన్సు సొసైటీ లిమిటెడ్.
సేలం.

యేలం నోటీసు

విజయనగరం యెస్టేటు యిలాకా భీమునిపట్నం కెవిజిశాణాలలో చేరిన

యీ దిగువ నిదుపరించిన గ్రామములలోగల బంజరుపొలములోని సాగుహక్కు నజరానాకు 80-8 44 తేదిని భీమునిపట్టణం శాణా ఆఫీసువద్ద బహిరంగముగా యేలం వేయబడును. కావలయు వారెవరైనా శ్రీ యెస్టేటు కలక్టరువారికిగాని, శాణా అమీను గారికిగాని వ్రాయవలెను.

	గ్రామం.	శాణా.	విస్తీర్ణం.
1.	నూజెపువల్స 2-వ పట్టు	భీమునిపట్నం శాణా	యు 100 - 21 కెం.
2	ఆమసాం	,,	12 - 31
3.	కంచరపాలెం	,,	30 - 48
4.	శాళవల్స	,,	14 - 96
5.	కంచేరు	,,	73 - 82
6	రాణాడ	,,	16 - 00
7.	చిప్పాడ	,,	48 - 38
8.	కొరాడ	కేవిడి శాణా	25 - 00
9.	మోదవల్స	,,	30 - 00
10.	గండిసుండాం	,,	80 - 00
11.	పల్లంకి పెద్దిపాలెం	,,	10 - 00

(సం.) కె. యస్. అనంతరామన్,
ఎం. ఏ., ఐ. సి. ఎస్., యెస్టేటు కలక్టరు.

అద్భుతంగా పనిచేసింది!

నేను "ఓంపోనా" ఒక నీసామాత్రమే వాడాను బాగా గుణం యిచ్చింది. ఇతరమందు రేపీ పనిచేయని సందర్భంలో నాకు ఓంపోనా అద్భుతంగా గుణం యిచ్చింది. నా ఆరోగ్యంలో మంచిమార్పు కనపడ్డది బలహీనతవల్ల బాధపడుచున్న స్త్రీల కందరికి దీనిని శిఫారసు చేస్తున్నాను.

గవర్నమెంటు శాఖ గరల్సు మిడిల్ స్కూల్ (సం) ఆలిస్ రాగో
తెన్నపట్టు, మైసూరు. హెడ్ మిస్ట్రెస్.

కెమిస్టు అందరివద్దను, జనరల్ స్టోరులలోను దొరకును

అగ్ని, మోటారుకారు
భీమాకు

యునైటెడ్ ఇండియా
ఫైర్ అండ్ జనరల్ ఇన్సూరెన్సు కం॥ లి॥

యునైటెడ్ ఇండియా లైఫ్ బిల్డింగు,
ఎస్ప్లనేడ్,
మద్రాసు.

టెలిఫోన్: 4241
Grams: "UNIGEN"
పోస్టుబాక్సు: 1207.

శతయూరికాదివేహ్యాము &
లోహ భస్మకసింధూరము

సమస్త సుఖవ్యాధులకు రాజౌషధము.
స్త్రీల ఋతుశూలలు, కుసుమరోగములను మాన్పును.
ఆంధ్ర దేశమంతటా మా ప్రాంచీలు కలవు.
శాస్త్రీయమైన 202 ఆయుర్వేదౌషధములు విక్రయమునకు దొరకును.

శ్రీ భుజంగరాయ వైద్యశాల,
తాళ్లపూడి, తూర్పుగోదావరి



కండరాలను, నరాలను బలపర్చటలో ప్రశస్తమైన జీవామృతం, లక్షలాదిమందిని, కుంటువడని శక్తితో జీవిత యాత్రను గడపగలుగునట్లు చేసింది గత అర్ధశతాబ్దంనుండి చేరు ప్రఖ్యాతులు సంపాదించిన జీవామృతం అందరికీ యేకాలమునగూడ పునర్యౌవన చటుత్వమును గలుగజేయుటలో ప్రప్రథమమై యున్నది.

ఆయుర్వేదాశ్రమం(స్థాపితం. 1898, మద్రాసు.

శిరోజముల అలంకరణమునకు దీనికన్న వేరేలేదు

ఫ్లోరి మెడికేటెడ్ హెయిర్ ఆయిల్

ఫ్లోరి లేబరేటరీవారిచే కనిపెట్టబడిన ప్రక్రియ ననుసరించి శాస్త్రయుక్తముగా తయారుచేయబడినది అది యిప్పుడు వెంట్రుకల టానిక్కులలో శ్రేష్ఠమైనదిగా నున్నది. అది కేశములను శుభ్రపరచి బాగుగా పోషించును. కుదుళ్లను బలపరచి వెంట్రుకలు దట్టముగా పెరుగునట్లు చేయును.

ఫ్లోరి కోకోనట్ హెయిర్ ఆయిల్ గూడ వీలైన సైజు సీసాలలో దొరుకును.

ప్రతిచోట దొరకును.

FLORY LTD.,
P. O. Box No. 875, Bombay.
చెన్నరాజధానికి డిస్ట్రిబ్యూటర్లు — సౌత్ ఇండియా ఏజన్సీలు, 117. ఆర్మీనియన్ వీధి, మద్రాసు.

దగ్గు కూడ దీనంత ఉపద్రవకరమైనదియే...



సిరోలిన్ 'రోచ్'
పుచ్చుకొనుడు
దగ్గులకు, పడిశములకు
అత్యద్భుత ఔషధము.

కేరళ వాష్ వెల్

సబ్బుతో గుడ్డలు వుతుక్కొని అదాచేసుకోండి

వాష్ వెల్ ఏవిధంగా వుపయోగించి అదాచేస్తుందో చూడండి:

కొంచెం వాష్ వెల్‌తో రుద్దితే నురుగు పుష్కలంగా వస్తుంది. కొంచెం సబ్బు చాలును — అందుచేత సబ్బులో అదా అవుతుంది.

దానినురుగుతో ఉతికినగుడ్డలు చాలకాలం మన్నుతవి — అందుచేత గుడ్డలలో అదా.

వాష్ వెల్ నురుగుతో గుడ్డలు శీఘ్రంగా తెల్లబడి కుర్రంగా వుంటవి — ఈవిధంగా కాలంలో అదా అవుతుంది.

దానినురుగు గుడ్డల్లోవున్న మురికినంతా సులభంగా లాగివేస్తుంది—అందుచేత కాయకష్టం తగ్గుతుంది.

వాష్ వెల్ సరసమైన ఖరీదులో దొరకు గుడ్డలసబ్బు—అందుచేత ఖరీదులో అదా అవుతుంది.

తయారు చేసింది.

కేరళ సోప్ యిన్‌స్టిట్యూట్, కాలికట్.
K. S. I.

మీరు గర్వపడవచ్చును

—మీకు మంచి టైర్లు వుంటే మీరు గర్వపడవచ్చును. వాటిని జాగ్రత్తగా కాపాడుతూవుంటే స్వసంతృప్తంగా గర్వింపవచ్చును. ప్రతికారు యజమానికి యిపుడు టైర్ల సంగతి బాగా తెలిసి వచ్చింది. అది మంచిదే. ఎందుకంటే, మేము యిప్పటికీ శ్రేష్ఠమయిన టైర్లు తయారుచేస్తున్నాగూడ, వాటిలో కొన్నిటిని మాత్రమే ప్రజలకు యివ్వగలుగుతున్నాము.

విశేషంగా సభ్యులు మార్దవ వున్నవారు, మీతో పాటు మేముగూడ సంతోషిస్తాము.



THE MARK OF SERVICE
INDIA TYRES
worthy of your good care
INDIA TYRE & RUBBER COMPANY (INDIA) LTD.

భారతస్వాతంత్ర్యం: ప్రపంచశాంతి

ఈ రెంటికీ అవినాభావ సంబంధమున్నది

లీయుటాంగు పండితుని ఉజ్జ్వలోక్తులు

చైనా పండితశిరోమణియైన లీయుటాంగు కలకత్తా విశ్వవిద్యాలయ విద్యార్థులకిచ్చిన ఉపన్యాసాన్ని టూకీగా మొన్న పత్రికలలో ప్రకటించినాము. ఆ నాటికి మాకు లభ్యమైనదంతే. దాని పూర్తిపాఠ మిప్పుడు 'అమృత బజారు' పత్రికలో లభించింది. చ్వెత చర్వణమైనా, విషయగౌరవాన్ని బట్టి, ఆ పూర్తిపాఠాన్ని మరికొన్ని సభా విశేషాలతో సహా యిక్కడ ప్రచురిస్తున్నాము.

సభ జరిగింది దర్భంగాహాలులో. ఉపన్యాసమంతా ఇష్టాగోష్ఠి ధోరణిలో సంభాషణ రూపంగా సాగింది. లీయుటాంగు పండితునికి ఆజన్మసిద్ధమైన చవతాకారమూ, సరసహాస్యమూ ఉపన్యాసంలో పూర్తిగా నెట్టి విరిసినవి. శ్రోతలకు మానసికక్లేశం కలిగించే కటుత్వం కలికానికైనా అందులో కానరాలేదు. ఇటువంటి సజ్జనగోష్ఠిలో కాలంగడపడం కన్న కెంతో ఆనందంగా ఉన్నదనీ, కొద్దిరోజులు మాత్రమే అక్కడ ఉండవలసి వచ్చినందుకు విచారిస్తున్నాననీ, అమెరికాకు పోతూపోతూ విశ్రాంతి నిమిత్తం ఇక్కడ ఆగినాననీ, ఇంకొకసారి వీలయినప్పుడు పనికట్టుకొని అదేపనిగా వచ్చి ఈసుయూత్సన్నిధానంలో కొన్నాళ్లు గడుపుతాననీ, ఇప్పటిమట్టుకు ఇంతతో తృప్తిపడవలసిందనీ ఉపన్యాసకుడు తన సౌజన్యాన్ని సభ్యులకు ఎరుకపరచెను. తదుపరి సభ్యులనందరినీ ముగ్ధులను చేస్తూ ఆయన ఇట్లుపన్యసించెను:

చైనాకు గురుపీఠం

"వేనుక శతరాలనాడు భారతదేశం చైనాదేశానికి గురుపీఠంవహించింది. కాని గత 8 వేల సంవత్సరాలుగా ఈరెండు దేశాలకూమధ్య, పరస్పరసంబంధబాంధవ్యాలు ఇంతగా సన్నగిల్లియుండడం చాలా శోచనీయమైనసంగతి. పాలీభాషలోనుంచి అవునో కాదో కాని సంస్కృతంలోనుంచి పెక్కు బౌద్ధగ్రంథాలు చైనాభాషలోకి అనువదింపబడినవి. కాని, ఇంతవరకు భగవద్గీత చైనాభాషలోకి పరివర్తనకాకపోవడమూ, చీనావారికి దాని ఉనికియే తెలియకపోవడమూ చాలా ఆశ్చర్యం కలిగిస్తున్నది.

కాని, ఇప్పుడిప్పుడే ఈ రెండుదేశాలూ తిరిగి సన్నిహితసంబంధానికి వస్తున్నవి. అయితే గురుశిష్యరూపంలో మాత్రం కాదు; సహాధ్యాయిరూపంలో. ఆధునిక యుగంలో జాతీయాశయాలూ, భావస్వాతంత్ర్యాలూ సామ్రాజ్యపొందడం వల్ల ఉద్భవించే ఆశయోత్తమోత్తమ చైతన్యం ఈ ఉభయదేశాలమధ్య ఇప్పుడిప్పుడే ప్రారంభమవుతున్నది. ఇంతకూ ఈ మానసిక సంబంధాలుకాని, వివిధజాతీయ సంస్కృతుల స్వరూపవిజ్ఞానంకాని మన మనస్సులు పోందే అనేక అపూర్వానుభవాలతో ఒక అనుభవమాత్రమే. ఇవి ఒక్కొక్కప్పుడు వింతవింతల నమూనాలను కటాక్షించే విప్పులింగాలను విరజిమ్మితీరుతాయి. మీరూ, మేమూకూడా ఇప్పుడు మనమన ప్రాచీనజాతీయ సంస్కృతులయొక్కయు, సంప్రదాయములయొక్కయు ధర్మసంతతి వారమూ, వాటి సంరక్షకులూ మాత్రమే కాదు; నిత్యనూతనంగా అభివృద్ధిచెందుతున్న ఆధునిక సంస్కృతి మన రక్తనాళాల్లో మూలమూలకూ ప్రాకి, జీర్ణించి, కరుడుగట్టి వున్నదని నా అభిప్రాయము. పాతకొత్త సంస్కృతుల ఈ సమ్మేళన ఫలవృక్షాలకూ, లతల మొక్కలకూ అంట్లు కట్టుటవంటిది పసందయిన ఫలితాలు లభించుటకు ఇది ఒక గొప్ప దోహదం. పోకిమిగల పూలుపూయుటకు ఇది ఒక మార్గం. ఈరీతిగా పూచిన పూలలో పోకిమిగల ఒక పూవే జపనల్లిలు. ఇంకొకపూవే మదాం జంగ్ కైషేక్. ఈరీతిగా వివిధ సంస్కృతులను సమ్మేళనచేసి, భిన్నమైన ఆధ్యాత్మసంస్కృతులను ఒకదానితో ఒకటి జతగూర్చడంవల్ల ప్రపంచంలో ఇంకొక కొత్త సంస్కృతి—మహోత్తమ సంస్కృతి బయలుదేరి అధికారబలంతో, సామ్రాజ్యతత్వ విషపూరితమై చచ్చుబారి మలినమైయున్నవర్తమానసంస్కృతిని త్రోసిరాజుచేయుటకు వీలు కలుగుతుంది.

నేను మీతో నిర్మొగమాటంగా ఉండదలచినాను. మనస్సులో ఒకటీ, మాటలో ఇంకొకటీగా ఉండే తత్వం నాకులేదనీ, నేను చాలా నిర్మొగమాటంగా ఉన్నదున్నట్లు మాట్లాడుతాననీ, విషయశూన్యంగా పెద్దపెద్ద ఉపన్యాసాలుచేసే స్వభావం నాలో, లేదనీ నారచన లెరయినా చదివి వుంటే మీకు స్పష్టంగా తెలిసివుంటుంది. ఇంత కర్కశవిరుపుగా ఉండదలచినందుకు మీ రెవరూ మనస్సులో కష్టపడవద్దు. "చెప్పదలచుకొన్నదంతా చెప్పివేయవలెననే నా భావం" అని చెప్పడంలో ఉన్న నేర్పు. పని సాధించుకోవడానికి పనికివచ్చేటంతగా అది చెప్పడంలో నాకు లేదు. నేనొక వట్టి అనూయపడిని కళ్లు, కపం ఎరగనివాణ్ణి. నేను మాట్లాడేదల్లా భారత దేశానికి, ప్రపంచానికి స్వాతంత్ర్యం కావలె ననే ఒక ప్రముఖదరితమైన విషయాన్ని గురించే. నాబోటివారికీ, ఇదే గాంధీనే కనపరుస్తున్న రాజకీయవేత్తలూ కోరున్న భేదమల్లా ఒక్కటే నేను దానిని గాఢంగా వాంఛిస్తున్నాను. మనఃస్ఫూర్తిగా కాంక్షిస్తున్నాను. "ఎందుకీ పరాయి పైద్దనునిపి కింతగా ధనమైన వాంఛ? భారతదేశానికి స్వాతంత్ర్యం ఇవ్వవలెనని నిజంగా కోరుతున్నట్లే బలేగా మాట్లాడుకున్నాడే" అని మీరు తప్పక అనుకుంటారని నాకు తెలుసు. నా పాపాలన్నీ పరమాధి అది ఒక్కటే.

మీ దేశాన్నిగురించి నా అభిప్రాయాలమీటో చెప్పమని మీరు కోరుతారని నాకు తెలుసు. కాని, నేను చెప్పను. మీలో స్వాతంత్ర్యవాంఛ వేర్లుపాతుకొనిపోయి వున్నదనీ, మీరు జపిస్తున్నదల్లా ఆదొక్కటే మంత్రమేననీ, దాని కోసమే మీరు అహోరాత్రాలూ అలమటిస్తున్నారనీ ఒకవంక నాకు గట్టిగా తెలిసివున్నప్పుడు, ఆవిషయం కదలిపెట్టి, నేను మీ దేశస్త్రీల అందచందాలనూ, వారి చీరెల సొగసునూ, వారి ఒయ్యారపు నడకలనూ పొగడుతూ కూర్చోడంవల్ల వచ్చే లాభ మేమిటి? ఆ పరమార్థం సుందర ఇవన్నీ చాలా స్వల్పవిషయాలు. దాని ప్రసక్తి మానివేసి వీటి ప్రసక్తి పెట్టుకోవడం చాలా అనుచితం; అసంగతం. స్వాతంత్ర్య ప్రశ్నను గాలికి వదలిపెట్టి, చీరలూ, ధోవతులూ, తలపాగాలూ, రైల్వేలూ, ఆరోగ్యసూత్రాలూ, అక్షరాంపులూ గురించి మాట్లాడుకోవడం కన్నా అధ్రమ మింకొకటి ఉండబోదు ఇదేకాగు,

హృదయాలను కలచివేస్తున్న ఆ వాంఛనలు యత్నసేకుండా అణచిపెట్టజూడే సకాలయత్నాలూ నీతిబాహ్యములే. తోటలోని పువ్వుల సౌభాగ్య సౌందర్యాలూ, నిర్మల నీలాకాశంలో వింతవింతల నక్షత్రాలసొబగులు విరజిమ్మే వసంతరాత్రుల దివ్యవైభవమూ మాత్రమే టా గూరు మహాకవిని చేసినవనడం కూడా ఆయనను న్యూనపరచడమే అవుతుంది.

"అయితే సరే కాని, భారతదేశానికి స్వాతంత్ర్యం వస్తే మీకేమి, రాకపోతే మీకేమి" అంటారేమో! నేను చాలా తెలివైనవానిని సుమండీ. ప్రపంచాన్ని పలుభాగాలుగా విభజించి, ఒకదానికొకటి సంబంధించకుండా బరి ప్రమేయంలో ఇంకొకరు కలగజేసుకోకుండా చేయవలెనని ఏకాకిత్వం కలకొందరు చెప్పితే చెప్పవచ్చు. కాని, ప్రస్తుతప్రపంచం ఆవిభమైన ఖండఖండాలుగా లేనూలేదు; ఉండనూ కూడదు; దాని నావిధంగా చేయనూకూడదు. ప్రపంచంలో ఒక భాగానికి అవస్థవస్తే అది అంతటికీ వచ్చినట్లే! ఒకరు కష్టనిష్ఠురాలకు పాల్పడితే అందరికీ అవి తప్పనే తప్పవు. కాబట్టి నాకుగల ఈ విజ్ఞాన, ఈ సాతబింత ధర్మసమ్మతమైనదే. పాశ్చాత్య ప్రపంచంలో ఏమేమి జరుగుతున్నదో దానినంతా తెలుసుకొనుటకు ప్రయత్నించే మనస్సే ఆధునికతత్వంగల మనస్సని అనిపించుకొంటుంది.

శాంతిస్థాపనవిషయంలో ఆసియా స్థానం

ఇంతేకాదు. భవిష్యత్ప్రపంచశాంతి స్థాపనవిషయంలో ఆసియా ఖండానికొకతటి స్థానమున్నదో నాకు తెలియివుండడం కూడా నేనీవిశేషవిషయంలో ఇంత పట్టించుకోవడానికి మరొక కారణం. నూతన చైతన్యం పోసుకొని, నవ్యపద్ధతులకు పాల్పడిన ఆసియా ప్రపంచశాంతికి ఖండితంగా మిక్కిలి తోడ్పడగలదు. గత శతాబ్దాలో ఆసియా, యూరపుఖండాలకు పరస్పర సమత్వం లేకపోయిందంటే దానికి కారణం ఈ రెండు ఖండాలకూ అస్త్రశస్త్రాలలోనూ, ఆయుధాలలోనూ సమత్వం లేకపోవడమూ, సాంఘిక, రాజకీయ వ్యవస్థలో ఆసియా చాలా వెనకబడియుండడమూ ఇవేనని ప్రజ్ఞావంతులకు తెలిసిన విషయమే.

ఆసియా ప్రబోధం

కాని యిప్పటి ఆసియా వెనకటి ఆసియా కాగు. దానిలో చెలరేగున్న చైతన్యాన్ని ఆపుటకు యెవరికీ తరం కాదు. సూర్యుడు తూర్పున ఉదయించకుండా అడ్డడం యెంత దుస్సాధ్యమో యిదీ అంతే. ఈ చైతన్యం కాలమహిమ ప్రసాదించిన ప్రసాదమే. ఆసియాఖండము ఆధునిక చిత్తవృత్తులకు అలవరుచుకొని, జాతీయ ప్రబోధము గాంచకుండా అడ్డుపెట్టడ మెటువంటిదంటే—రెండు జంటజలాశయాలలోని నీటిని ఒకటే పట్టానికి రాకుండా నిరోధించడ మెటువంటిదో సరిగ్గా అటువంటిదే. ఈ చైతన్యానికి పరమావధిగా లభించబోయే ఆ సమత్వం ఆసియారాజ్యాల కన్నింటికీ స్వాతంత్ర్యప్రాప్తికన్నా వేరే కాబోదు. ప్రాచ్యభాగంలో ఉన్న పెద్దపెద్దరాజ్యాలలో భారతదేశమొకటి. నలభైకోట్ల భారతీయులకుస్వాతంత్ర్యం లభించు నంతవరకూ ఆసియాఖండానికి స్వాతంత్ర్యప్రాప్తి లేదు. ఇంత బ్రహ్మాండమైన జనాంగాన్ని తేలికగాఉపేక్షించేవిధిని వ్యత్రపంచ రాజకీయ వ్యవహారాలను చక్కబెట్టుకోవడం సాధ్యమయ్యేపనికాదు స్వేచ్ఛాపూర్వకంగా, సమాన స్థాయిలో నిరాటంకంగా ప్రాచ్యపశ్చిమదేశాలకు సహకారం కుదిరినప్పుడే భవిష్యత్ప్రపంచానికి స్థాయిశాంతి యేర్పడేది. అంతవరకూ అది యేర్పడదు.

భారతస్వాతంత్ర్యం

ఒక్క భారతీయులే కాదు. వివేకమూ, వివేచనాగల చైనీయులు, అమెరికనులూ, ఆంగ్లేయులూ అందరూకూడా చివరకు భారతదేశానికి స్వాతంత్ర్యం లభించి తీరవలసిందే అని ఒప్పుకొంటున్నారు కాని, ఎప్పుడు, ఏవిధంగా అనే విషయంలో మాత్రమే అభిప్రాయభేదాలు కనిపిస్తున్నవి. వీరూవారూ అనడమెందుకు. చివరకు జపానీయులుకూడా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి తీరవలసిందే అని ఆనుమంగిరంగా అంటున్నారు. ఎవరినిజాయితీ ఎంతోమాత్రం చెప్పడానికి వీలు లేదు తమాషా యేమంటే—అందరూ భారతీయ స్వాతంత్ర్యాన్ని కోరుతున్నారు కాని, అందరూ దానిని ఇవ్వకుండా నిరాకరించడంలో ఎవరి కారణాలు వారు చూపుతున్నారు.

ఈభారతీయస్వాతంత్ర్యం ఎప్పుడు లభిస్తుంది, ఏరీతిగా లభిస్తుంది అనే చర్చలకు నేను దిగదలచుకోలేదు. ముందుమాట చెప్పలేను కాని ఇప్పటిమట్టుకు ఆ చర్చ నేను పెట్టుకోను. కాని ఒక్కసంగతి మాత్రం చెప్పకతప్పదు. భారతీయులు ఈ విషయంలో తాము నిస్సహాయులమని అనుకోవడం మాత్రం సమంజసంగా లేదు. చేతులు చాచి అడిగినంత మాత్రంచేతనే, పట్టిమాటలకే స్వాతంత్ర్యం గడ్డమని వచ్చి మీచేతుల్లో పడదు. అసలు అది ఎవరోవచ్చి మీకివ్వవలిందికూడా కాదు. అది ఎవరికివారు స్వప్రయత్నాలవల్ల స్వయంగా సాధించవలసిందే. భారతదేశ స్వాతంత్ర్య భాగ్యత ముఖ్యంగా భారతదేశానిదే. ఒక్కజాతిగా అది ఎప్పుడైతే గట్టిగా కోరుతుందో అప్పుడు దానికి స్వాతంత్ర్యం తనంతగా లభించితీరుతుంది. మన్నించండి, ఇంతవరకూ అది ఒక్కజాతిగా గట్టిగా కోరనందువల్లనే అది ఆస్వాతంత్ర్యం సంపాదించలేకపోయింది; సాధించలేకపోయింది. భారతదేశమంతాసమష్టిగా కలసి ఏకకంఠంతో దానిని గట్టిగాకోరి, ఇతర అల్పస్వల్పవిషయాలకు సుమారంగానూ, ముఖ్యాతిముఖ్యంగానూ ఉండడానికి ఇష్టపడేబట్లయితే, ఆ మరుక్షణంలో భారతదేశం తనస్వాతంత్ర్యాన్ని తనచేతులలోకి తనంతనే రక్త తిలాముద్రలకంగా తప్పక తెచ్చుకోగలుగుతుంది అటువంటి సుముహూర్తం లభ్యమయ్యేకాలంకూడా రాకపోదని నా విశ్వాసము.

విదేశీయుల అధికారంక్రిందనే, వారి పెత్తనంలోనే మీరింకా ఉండదలచి నట్లయితే దానికొకచక్కని ఉపాయం లేకపోలేదు. విభజింపబడిపాలింపబడడమే అంటుకు మీరు కోరదలచింది. మీలో మీరు ఈరీతిగా విభజనలకు పాల్పడితే పరులపెత్తనంకిందహాయిగా, దాసోహమ్మనుకుంటూ నిర్విచారంగా కాలంగడిపే సదవకాశం మీకు లభిస్తుంది. ఏమంటారు? కాబట్టి, ఓ అయ్యలారా, భారతజాతీ మైత్యతపట్ల అపచారం చేసేవారు భారత స్వాతంత్ర్యానికే అపచారంచేసినవారవుతున్నారని మీరు నమ్మండి.

వర్గవిభేదాలు

మీలో బహుళంగా కనబడుతున్న వర్గవిభేదాలు మీరు స్వయంగా చేతులారా తెచ్చిపెట్టుకొన్నవే అని నేననను. కాని తమదేశ స్వాతంత్ర్యాన్ని వర్గీయ విభేదాలకూ, వర్గీయ స్వార్థాలకూ అతీతంగా భావించి, దానిని నిస్వార్థదృష్టితో పరిశీలించడానికి సమ్మతపడని భారతీయనాయకులింకా కొందరున్నారనిమాత్రం చెప్పకతప్పదు. అంటే యేమన్నమాట. వారు సాంతంత్ర్యాన్ని అభిలషించడం లేదన్నమాట వారికా విధజింపబడి పాలింపబడడానికే ఇష్టపడుతున్నారన్నమాట. భారతీయులు భారతదేశాన్ని ఒక అఖండదేశంగా ప్రేమించవలసిందేకాని ఒక్కొక్కభాగంగా ప్రేమించరాదు జాతీయతలోనూ, సంస్కృతిలోనూ, ఆర్థికంగానూ, చారిత్రకంగానూ, భూగోళపరంగానూ కూడా అది ఒక్కటే ఒక, అఖండమైన, అవిభాజ్యమైన దేశముగా భావించి, ప్రేమించవలెను. స్విట్జర్లాండు, సోవియట్ రష్యా, చైనా, అమెరికాలవంటి అనేక దేశాలు తమలో ఎన్నెన్ని జాతులున్నా, ఎన్నెన్ని మతాలున్నా కూడా ఆభిన్నత్వంలోనే ఏకత్వం స్థాపించుకొని సుఖికుంగా, సుఖంగా జీవింపగల గడమేగాక దినదినాభివృద్ధితో దివ్యంగా కాలంగడుపుతున్నవి. భారతదేశాన్ని త్రికరణశుద్ధిగా ప్రేమించేవారు పైనచెప్పిన దేశాలవలెనే ఒక అఖండమైన జాతీయైక్యతను, అఖండ సంస్కృతిని అలవరుచుకోవలసియున్నది.

ఇక, మతాల విషయం చూద్దాము. భారతదేశంలో ఇవి లెక్కలేకుండా ఉన్నవి. మితిమీరికూడా ఉన్నాయనవచ్చు. వాటిని సులభంగా త్రుంచుకోవచ్చు. అయితే, మతము మీ జాతీయప్రతిభాసంపదలలో ఒకభాగము. ఋగ్వేదగీతులనుంచీ, బౌద్ధగ్రంథోపదేశాలనుంచీ ప్రారంభించి నేటి గాంధీజీ విశ్వాసాలవరకూ, గాంధీజీ ఆదర్శాలవరకూకూడా అది అనూచానంగా, అప్రతిహతంగా భారతీయ భావస్రోతస్సులో ప్రవహిస్తూనే వస్తున్నది. భారతదేశంతప్ప మరేదేశమూ ఒక ఆధునిక నౌకాధిపుంగవుని కనలేదు; భారతదేశంతప్ప మరే దేశమూ మత ధర్మప్రవచనాలను రాజకీయ వేదికమీదకితెచ్చి సమన్వయింపజేసి సాహసముగా, నిరాడంబరతా చూపలేదు. ఈసుగుణగణాలను నేను చాలా అభినందిస్తాను. కాని ఈదేశంలో మతతత్వం మితిమీరివున్నదని మాత్రం చెప్పకుండా ఉండలేను. ఆధ్యాత్మికతత్వంకూడా అంతే. మితిమీరిన ఈ మోతాదులతో భారతదేశం బాధపడుతున్నది. ముందుమాట ఎట్లున్నా సరే ఇప్పటి మట్టుకి ప్పుడు మాత్రమైనా భారతదేశంలో ఒక్కటే ఒక మతం ఉండవలెను; అది స్వాతంత్ర్యమతం. ఒక్కటే ఒక పక్షం ఉండవలెను; అది స్వాతంత్ర్యపక్షం. ఈ రాజకీయ స్వాతంత్ర్యం లభించిన పిమ్మట మీమీ సొంత రాజకీయ కార్యాలు చక్కబెట్టుకోవడానికి బోలెడంత సావకాశమున్నది.

స్వాతంత్ర్య దేవత చాలా అసూయ గలదేనని నా అభిప్రాయం. "నన్నుతప్ప ఇతర దేవతల నెవరినీ కొలవకూడ"దని ఆమె శాసనం. తన్ను ఆరాధించేవారూ, తన్ను ఆశ్రయించేవారూ కూడా తమతమ సిరీ, సంపదా, అధికారమూ, ఆకాంక్షలూ, వేయేల అవసరమైతే అన్నదమ్ములనూ, అక్కచెల్లెండ్రనూ, తల్లితండ్రులనూ సమస్తమూ కూడా వదలిపెట్టి తన్నుమాత్రమే అనుసరించవలెనని ఆమె హుకుము అవిభంగా మీరు చేయగలిగినప్పుడే, మీమీ ఇతర సొంత వ్యవహారాలన్నిటినీ 'కృష్ణార్పణం'గా ఆమెపాదాలముందు వదలిపెట్టగలిగినప్పుడే మీకు స్వాతంత్ర్యవరప్రసాదం సిద్ధిస్తుంది."

ఎరువులకు రూ 90 లక్షలు

మద్రాసు, మార్చి 19:

మదరాసురాష్ట్రంలో రైతులకు మంచి రకం విత్తులు ఎరువులు చవుకగ అందజేయుటకు రూ 90 లక్షలను వ్యవసాయశాఖ డైరక్టరుకి ప్రభుత్వంవారు ఒసంగిరి. వ్యవసాయశాఖవారు విత్తులు ఎరువులు కొని ఖర్చులు భరించి, రయితులకు చవుకగ విక్రయింతురు.

చింతచెట్లు నాటుటకు ప్రోత్సాహం

చింతపండు పంట తగ్గిపోయినందున, పంట ఎక్కువచేయుటకై ప్రభుత్వంవారు ప్రోత్సాహమొసంగదలచిరి. ప్రతి జిల్లాలోను పోరంబోకులందు చెరువుగట్టులపైని చింతచెట్లు నాటించుటకు జిల్లాకలక్టరులకు రూ 500 ఖర్చు మంజూరుచేసి, అడవులలోను, కాల్వలవొడ్డున చింతచెట్లు కొట్టరాదని ఉత్తరువుచేసిరి.

విశాఖజిల్లాబోర్డు

విశాఖపట్నం జిల్లాబోర్డు సభ్యులు 1944 నవంబరు 1 వరకు ఉద్యోగంలో నుండునట్లు ప్రభుత్వంవారు ప్రకటించిరి.



మధుర పాండియన్ ఇన్‌స్యూరెన్సు

(అన్నివిధముల అగ్నిప్రమాద సంరక్షణమునకు దూరము) పింపెనీకి గాను పుత్సాహముతో పనిచేయు అనుభవము గలుగబడిగల సర్-యేజంట్లు కావలెను. ఈ దిగువ ప్రథమ యేజంట్లు రాయుడు.

K M S లక్ష్మణయ్యర్ & సన్సు,
శివాలయ వీధి బెజవాడ
మెయిన్‌రోడ్డు, రాజమండ్రి
మందులొందివారి వీధి, విశాఖపట్నం

ముఖ్య గవ నివేదన

ఆనందసుధ:—బలహీనతకు, అందువలన కలిగిన సమస్తవ్యాధులకు 8 బా॥ రు. 2/8

సుధాకస్తూరివటి:—అశీర్ణము, జ్వరము మొ॥ వ్యాధులకు 50మా॥ బా. 8

ఆరోగ్యసుధ:—సమస్త పేహ వ్యాధులకు 60 మా॥ రు. 4

స్త్రీసుధ:—స్త్రీల సమస్తవ్యాధులకు 60 మా॥ రు. 3

శృంగామలకతైలం:—సమస్తశిరోవ్యాధులకు 4 బా॥ రు. 1

చూదీఫలరసాయనం:—సమస్త పైత్యవ్యాధులకు 4 బా॥ రు. 1

పై మందులు అందరికీ తెలిసినవి నమ్మదగినవి. మా వద్ద యింకను 250 రకముల మందులు కలవు.

డా॥ శ్రీపాదకృష్ణమూర్తిశాస్త్రి & సన్సు
రాజమండ్రి (M. S. M Ry.)

ఇండియన్ బ్యాంక్,
లిమిటెడ్.

సీజన్ డిపాజిట్లు

రు. 10,000 అంతకు పైబడిన మొత్తములు యిప్పుడు దిగువ తెలిపిన వడ్డీరేటుపై తీసికొనబడును.

3	నెలలకు సం॥నకు	2%
4	,, ,,	2¼%
5 & 6	,, ,,	2½%

అటువంటి డిపాజిట్లు 1944 సెప్టెంబరు 15-వ తేదీ తరువాతనుండి అనుమతింపబడవు.

ఎన్. గోపాలయ్యర్,
కార్యదర్శి.

DRUG PRICE CONTROL
INDIA

మందు దినుసులు

మందుదినుసులు కొనునప్పుడు:—

1. ప్రతి చిల్లరవర్తకునివద్ద ఒక అచ్చు ధరల జాబితా వుండితీరాలి. మీరు కొనే ధరలను జాబితాలోని ధరలతో సరిచూచుకొనండి.
2. జాబితాలో తెలిపిన ధరలకంటె హెచ్చుగా వెల్లింపవద్దు.
3. క్యాష్‌మెమో అడగటానికి మీకు హక్కు వుందనుట విషయం జ్ఞాపకముంచుకోండి.
4. విశేషంగా డెమాండులో వుండి దొరకడం కష్టంగావున్న మందు దినుసులు మీకు కావలసినన్నీ, మీ సదుద్దేశం గుర్తుపట్టడానికి గాను, ప్రిస్క్రిప్షన్ సంపాదించి వుంచుకొనండి.

మీ రేవైనా ఫిర్యాదుచేయదలచుకొంటే జిల్లాలో వున్న కమర్షియల్ టాక్సు ఆఫీసుగారికి వ్రాయండి.

డ్రగ్ కంట్రోలు జయప్రదమగుటకు తోడ్పడండి.

GRIPE-COL
గ్రైపుకాల్

బిడ్డలకు వచ్చు కడుపునొప్పి, పులబద్ధకము అజీర్తి, కడుపుబ్బరము, వాంతులు మొదలైన వ్యాధులను నివారణచేయును. ఆరోగ్యమైన బిడ్డలకు యిచ్చిన, పైవ్యాధులను రానివ్వకాపాడును.

THE EASTERN DRUG CO.,
Masulipatam.

Edited, Printed & Published by S Sambhu Prasad, at the Andhra Patrika Press, No. 7 Thambu Chetty Street, C. T. M.